


సమాజమే దేవాలయం... ప్రజలే దేవుళ్ళు

# చైతన్యరథం

e-paper





సంకలనం : తెలుగుదేశం పార్టీ | 30 అక్టోబర్ 2022 ఆదివారం - అమరావతి | సంపుటి : 1 | సంచిక : 251


ఎన్నికల కదనరంగంలో...

# గెలుపుమాత్రమే కన్పించాలి!

- ఎన్నికలు ఎప్పుడొచ్చినా సిద్ధంగా ఉండాలి
- చిన్నపాటి సమస్యలుంటే ఇప్పుడే పరిష్కరించుకోండి!
- కష్టాల్లో ఊబిలో ఉన్న ప్రజలకు అండగా నిలవండి
- వారికి మనమిచ్చే భరోసానే కొండంత అండ
- ఇప్పటివరకు 117 అసెంబ్లీ నియోజకవర్గాల సమీక్షలు
- నియోజకవర్గ ఇన్‌చార్జిలకు అధినేత దిశానిర్దేశం





4

రాయలసీమ ద్రోహి

# జగన్‌రెడ్డి కుటుంబం!

- సీమ అభివృద్ధిపై మాట్లాడే నైతిక హక్కు వైసీపీ నేతలకు లేదు
- సీమకు రాజధాని అవసరం లేదన్న పెద్దిరెడ్డి సిగ్గుపడాలి
- ఏడాదిలోపు పూర్తి చేస్తానని చెప్పి కడప స్టీల్ ప్లాంటు ఏమైంది?
- దానికి కాంపౌండ్ వాల్ కూడా కట్టించలేకపోయిన జగన్
- మాజీ మంత్రి అమర్నాథ్ రెడ్డి



5



జగన్ జమానాలో

## సాక్షి పాలెగాళ్లు

6

- మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు



7

జగన్ రెడ్డికి

## బానిస సంస్థగా సీఐడీ

- టీడీపీ అధికార ప్రతినిధి పిల్లి మాణిక్యరావు



వసూల్ రాజాగా

## వెల్లంపల్లి శ్రీనివాస్

8

- టీడీపీ వాణిజ్య విభాగం రాష్ట్ర అధ్యక్షులు దూండి రాకేశ్

# మహాపురుషుడి మైలురాళ్లు



## తారకరాముని

జననం: 28 మే 1923
విద్యాభ్యాసం : నిమ్మకూరు, విజయవాడ, గుంటూరు
వివాహం: 2 మే 1942
ఉద్యోగం: 1947 - సబ్ రిజిస్ట్రార్, ప్రత్తిపాడు, గుంటూరుజిల్లా
సినీ ప్రవేశం: 1949 - మన దేశం
రాజకీయ ప్రవేశం: 29 మార్చి 1982
ముఖ్యమంత్రి: 9 జనవరి 1983
నిర్యాణము: 18 జనవరి 1996

## మన చంద్రన్న

అభివృద్ధి, సంక్షేమ విజనరీ



## ఎడ్యుకేషన్ హబ్

| | |
|---|---|
| జూనియర్ | 1576 - 3218 |
| డిగ్రీ | 794 - 1295 |
| బి.ఈడీ. | 18 - 275 |
| ఎంసీఏ | 99 - 276 |
| ఎంబీఏ | 61 - 206 |
| బి.ఫార్మసీ | 11 - 31కి |

పెంచి అన్నిరకాల కోర్సులను అందుబాటులో తీసుకొచ్చారు మన చంద్రన్న

- టి.డి. జనార్ధన్




# మైనారిటీ డిక్లరేషన్ హామీలు ఏమయ్యాయి జగన్‌రెడ్డి?

తేది : 08-02-2018

స్థలం : నెల్లూరు జిల్లా, హసనాపురం

హామీ : ముస్లిం మైనారిటీలకు అండగా ఉంటా

**116** 98.4% హామీల అమలు అంటే ఇదేనా?



**నేడు**

## మూడున్నరేళ్లలో 22 మంది మైనారిటీల హత్య, వేలాదిమందిపై దాడులు

## మైనారిటీలకు ధోకా ఇచ్చిన జగన్‌రెడ్డి



- ఎన్నికలు ఎప్పుడొచ్చినా సిద్ధంగా ఉండాలి
- చిన్నపాటి సమస్యలుంటే ఇప్పుడే పరిష్కరించుకోండి!
- కష్టాల్లో ఊబిలో ఉన్న ప్రజలకు అండగా నిలవండి
- వారికి మనమిచ్చే భరోసానే కొండంత అండ
- ఇప్పటివరకు 117 అసెంబ్లీ నియోజకవర్గాల సమీక్షలు
- నియోజకవర్గ ఇన్ చార్జిలకు అధినేత దిశానిర్దేశం

## ఎన్నికల కదనరంగంలో...

# గెలుపుమాత్రమే కన్పించాలి!

(చైతన్యరథం ప్రత్యేక ప్రతినిధి-అమరావతి)

రాష్ట్రంలో ముందస్తు ఎన్నికలు వస్తాయన్న సంకేతాలు వెలువడుతున్న నేపథ్యంలో ఎన్నికలు ఎప్పుడొచ్చినా ఎదుర్కొనేందుకు సకల బలగాలతో సిద్ధంగా ఉండాలని తెలుగుదేశంపార్టీ అధినేత చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. అసెంబ్లీ నియోజకవర్గ ఇన్ చార్జిల సమీక్షల్లో భాగంగా చంద్రబాబునాయుడు శనివారం ఉండవల్లిలోని తన నివాసంలో పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు(టెక్కలి), మాజీమంత్రి అయ్యన్నపాత్రుడు(నర్సీపట్నం)తో సహా ఆరు నియోజకవర్గాల ఇన్ చార్జిలతో సమీక్షలు నిర్వహించారు. సమీక్షల సందర్భంగా చంద్రబాబునాయుడు పార్టీ నేతలకు రాబోయే ఎన్నికల్లో ప్రత్యర్థులను ఏవిధంగా ఎదుర్కోవాలనే విషయమై దిశానిర్దేశం చేస్తున్నారు. నియోజకవర్గాల ఏవైనా చిన్నచిన్న సమస్యలుంటే ఇప్పుడే పరిష్కరించుకోవాలని, నిర్లక్ష్యంగా అలావదిలేస్తే ఒక్కోసారి అవే కొంపముంచుతాయని అన్నారు. ఈసారి ఎన్నికల కదనరంగంలో మీ కళ్లముందు విజయం తప్ప మరేదీ కన్పించకూడదు.. ధృడసంకల్పంతో ఎన్నికల యుద్ధానికి సిద్ధంకావాలన్నారు. ఇప్పటివరకు మనం చూసిన ఎన్నికలువేరు... అధికారం, అరాచకం కలగలిసిన ఒక ఆర్థిక నేరగాడితో మనం ఈసారి చేసే పోరాటం విభిన్నమైంది...కఠినమైంది కూడా.ఎట్టి పరిస్థితుల్లో ఏమరపాటు వద్దని అన్నారు. ఎన్నికల్లో గెలుపుకోసం జె-గ్యాంగ్ ఎంతకు బరితెగిస్తారో స్థానిక సంస్థల ఎన్నికలే ఉదాహరణ. వాటి అనుభవాలను కూడా తీసుకొని ముందుకు సాగాలన్నారు. 40నెలల జగన్ రెడ్డి అరాచకపాలనలో ప్రజలు తీవ్రంగా నలిగిపోయి ఉన్నారు.ఎన్నికలు ఎప్పుడొచ్చినా వైసిపికి బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. కష్టాల్లో ఉన్న ప్రజలకు ఇప్పుడు మనం అండగా నిలిస్తే వారే ఎన్నికల్లో మనకు ఓటుబ్యాంకులుగా మారతారని తెలిపారు. ఇప్పటికి మొత్తం 117 అసెంబ్లీ నియోజకవర్గాల ఇంచార్జ్ లతో సమీక్షలు ముగిశాయి.

### లోతైన సమీక్షతో కొందరికి ముచ్చెమటలు

చంద్రబాబునాయుడు ఆయా నియోజకవర్గాలపై చేస్తున్న లోతైన సమీక్షలతో కొందరు ఇన్‌చార్జిలకు ఎసిలో సైతం ముచ్చెమటలు పడుతున్నాయి. సమీక్షల సందర్భంగా అధినేతకు ఆయానియోజకవర్గాల్లో ఉన్న సమస్యలు తెలియవనుకుని కొందరు వాటిని కప్పిపుచ్చుతూ అంతా బాగుంది, గెలుపు మనదేనం టూ అధినేతకు చెబుతూ అడ్డంగా దొరికిపోతున్నారు. ఆవిధంగా చెప్పాక అధినేత ఆయా నియోజకవర్గాల్లో వార్డు, బూతు స్థాయిల్లో సామాన్య కార్యకర్త ఎదుర్కొంటున్న సమస్యను పేర్లతో సహా చెబుతుండటంతో కొందరు ఇన్‌చార్జిలకు నోట మాటరావడం లేదు. అయితే ఇవన్నీ ఇప్పుడు పరిష్కరించుకోగలిగినవే... వెంటనే ఇగోలకు, భేషజాలకు తావీయకుండా ఆ సమస్యలను పరిష్కరించుకోండి.ఎన్నికలు దగ్గరపడ్డాక పెద్దవైతే చేయగలిగింది ఉండదంటూ దిశా నిర్దేశం చేస్తున్నారు. కార్యకర్తలపై ప్రత్యర్థులు కేసులు బనాయించిన సమయాల్లో వెళ్లి వారికి మనోధైర్యం కల్పించకపోతే వారు ఎన్నికల్లో ఎలా పనిచేయగలరని అధినేత ప్రశ్నిస్తున్నారు. ఇటీవల సోషల్ మీడియా కేసుల్లో మనపార్టీ నేతలు ఇరుక్కున్న సమయాల్లో అర్ధరాత్రి 2గంటల వరకు కూడా లీగల్ టీమ్‌తో మానిటర్ చేస్తున్నాను. కేడర్ కాపాడుకోవడం మన బాధ్యత అంటూ ఇకపై అలాంటి సమస్యలు లేకుండా చూసుకోవాలని చెబుతున్నారు. మొత్తమ్మీద గతానికి భిన్నంగా సాగుతున్న సమీక్షలు శుభపరిణామమేనని పార్టీ కేడర్ సంతోషిస్తోంది. నియోజకవర్గ సమీక్షల్లో భాగంగా శనివారం కింజరాపు అచ్చెన్నాయుడు(టెక్కలి), చింతకాయల అయ్యన్న పాత్రుడు(నర్సీపట్నం), కలమట మోహన్‌రావు(పాతపట్నం), ధూళిపాళ నరేంద్రకుమార్(పొన్నూరు), అమర్‌నాథ్‌రెడ్డి (పలమనేరు), అస్మిత్ రెడ్డి (తాడిపత్రి) నియోజకవర్గాల ఇంచార్జ్‌లతో సమీక్షించారు.

## మోటార్లకు మీటర్లు పెట్టడం తెలుసు కానీ...

# ప్రజల ప్రాణాలు కాపాడటం తెలీదా జగన్?

- కడపజిల్లాలో 5గురు రైతుల మృతిపై చంద్రబాబు ఆవేదన
- రెండేళ్లలో విద్యుత్ ప్రమాణాలతో 675మంది మృత్యువాత
- కేంద్రమంత్రి గణాంకాలు చెప్పిన రోజే ఇలా జరగడం సిగ్గుచేటు

అమరావతి (చైతన్యరథం) అక్టోబర్ 29: మోటార్లకు మీటర్లు పెట్టడం తెలిసిన ఈ ప్రభుత్వానికి ప్రజల ప్రాణాలు కాపాడడం తెలీదా? అని తెలుగుదేశంపార్టీ అధినేత చంద్రబాబునాయుడు సిఎం జగన్‌ను నిలదీశారు. ఈ మేరకు ఆయన ట్విట్టర్‌లో స్పందిస్తూ... కడప జిల్లా చాపాడు మండలం, చియ్యపాడులో సాగు మోటారుకు విద్యుత్ సరఫరా చేసే తీగలు తెగిపడి కాలికి తగలడంతో ముగ్గురు రైతులు మరణించారు. రాష్ట్రంలో మిగతా చోట్ల విద్యుత్ ప్రమాదాలలో మరో ఇద్దరు మృత్యువాత పడ్డారు. ప్రభుత్వ నిర్లక్ష్యం ఒక్కరోజే 5 గురిని బలితీసుకోవడం అత్యంత విషాదకరం. వైసీపీ ప్రభుత్వం వచ్చిన రెండేళ్లలో విద్యుత్ ప్రమాదాల కారణంగా 675 మంది చనిపోయారు. 143 మంది గాయపడ్డారు. 681 పశువులు చనిపోయాయి. ఇవి స్వయంగా కేంద్ర మంత్రి పార్లమెంట్‌లో చెప్పిన లెక్కలు. దక్షిణాదిలో ఏపీలోనే విద్యుత్ ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయి. ఇది సిగ్గుచేటన్నారు. వ్యవసాయ మోటార్లకు మీటర్లు బిగించడం తెలుసు. ఆ మీటర్ల పేరిట వేల కోట్ల స్కామ్ చేయడం తెలుసు. కరెంటు రేట్లు పదేపదే పెంచడం తెలుసు. కానీ ప్రజల ప్రాణాలు తీస్తున్న విద్యుత్ ప్రమాదాలను నివారించడం, అందుకు అవసరమైన సిబ్బందిని నియమించుకోవడం ఈ ప్రభుత్వానికి తెలీదా అని చంద్రబాబు ప్రశ్నించారు.

# రాయలసీమ ద్రోహి జగన్‌రెడ్డి కుటుంబం!



- సీమ అభివృద్ధిపై మాట్లాడే నైతిక హక్కు వైసీపీ నేతలకు లేదు
- సీమకు రాజధాని అవసరం లేదన్న పెద్దిరెడ్డి సిగ్గుపడాలి
- ఏడాదిలోపు పూర్తి చేస్తానని చెప్పి కడప స్టీల్ ప్లాంటు ఏమైంది?
- దానికి కాంపౌండ్ వాల్ కూడా కట్టించలేకపోయిన జగన్
- మాజీ మంత్రి అమర్నాథ్ రెడ్డి

అమరావతి(చైతన్యరథం), అక్టోబర్ 29: రాయలసీమకు జీవనాడి కృష్ణాజలాలు జలయజ్ఞంలో జరిగిన ధనయజ్ఞం నుంచి తప్పించుకోవడానికి కృష్ణానదిలో మిగులు జలాలపై హక్కులు కోరబోమని వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ప్రభుత్వం బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్‌కు లేఖ ఇచ్చి సీమకు మొదటి ద్రోహం చేశారని మాజీమంత్రి ఎన్ అమర్నాథ్‌రెడ్డి దుయ్యబట్టారు. మంగళగిరిలోని తెలుగుదేశంపార్టీ జాతీయ కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో శనివారం విలేకరులతో మాట్లాడుతూ... జగన్ రెడ్డి వచ్చి కృష్ణా, గోదావరి జలాల్లో ఏపికి బచావత్ కమిషన్ కల్పించిన ప్రత్యేక హక్కుల్ని కేంద్రానికి దారాదత్తం చేశారు. కేసుల మాఫీకోసం కేంద్రాన్ని ఈ విషయమై అడగలేని స్థితిలో జగన్‌రెడ్డి ఉన్నారు. కియా పరిశ్రమపై వైసిపి వారు దాడిచేసి 13 అనుబంధ పరిశ్రమలను పొరుగు రాష్ట్రాలకు పారదోలారు. విభజన చట్టం ప్రకారం రాయలసీమ ప్రత్యేక ప్యాకేజి నిధులు సాధించకుండా సీమకు ద్రోహం చేశారు. పెండింగ్ ప్రాజెక్టులకు చంద్రబాబు 5ఏళ్లలో 10,747 కోట్లు ఖర్చుచేయగా, జగన్ రెడ్డి చేసిన ఖర్చు 2,737 కోట్లు మాత్రమే. కడప స్టీల్ ఫ్యాక్టరీ ఊసేలేదు. అన్నమయ్య ప్రాజెక్టు దిగువన ఉన్న గ్రామాల ప్రజలను ఇసుక దోపిడీ కోసం ముంచేయడంతో సుమారు 62మంది ప్రాణాలుకోల్పోయారు. సొంత చిన్నాన్న చంపిన నేరస్తులకు కొమ్ము కాస్తున్నారు. టిటిడి పవిత్రతను మంటగలుపుతున్నారు. ఇలా ఎన్నోనేరాలు ఘోరాలకు పాల్పడుతూ జగన్‌రెడ్డి కుటుంబం రాయలసీమ ద్రోహులుగా మిగిలిపోయారు.చెప్పుకోవడానికి ఏమీలేక మూడు ముక్కల పేరుతో ప్రాంతీయ, కులచిచ్చు పెడుతున్నారు. అందులో భాగంగా భూమన కరుణాకర్‌రెడ్డి చేస్తున్న బలవంతపు ప్రదర్శన అని అమర్‌నాథ్‌రెడ్డి పేర్కొన్నారు. విలేకరుల సమావేశంలో అమర్‌నాథ్‌రెడ్డి ఏమన్నారో ఆయన మాటల్లోనే...!

### వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికే మూడుముక్కలాట

మూడున్నరేళ్ల పాలనలో చెప్పుకోవడానికి రాయలసీమకుచేసిన అభివృద్ధి ఏమీలేదు. నవరత్నాలు కూడా నవమోసాలయ్యాయి. అందుకే గడపగడపకువెళ్లే మంత్రులను, ఎమ్మెల్యేలను నిలదీస్తున్నారు. పన్నుల మోత, ధరల వాతతో ప్రజల్లో వ్యతిరేకత పెరుగుతున్నది. 2.3లక్షల ప్రభుత్వ ఉద్యోగ ఖాళీలు భర్తీ చేస్తామని ఓట్లు వేయించుకొని మద్యం ధరలు పెంచి, నాసిరకం మద్యం పోసి ఇళ్లు,ఒళ్లు గుల్లచేస్తున్నారు. 2లక్షలకోట్ల దోపిడీ చేశారు. ప్రజల ధన, మాన, ప్రాణాలకు రక్షణ లేకుండా పోయింది. అక్రమ కేసులు, వైసిపి రౌడీల దౌర్జన్యాలపై ప్రజలతిరుగుబాటు పెరుగుతోంది. తమ దోపిడీ నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకే ప్రాంతీయ, కులచిచ్చుకు జగన్‌రెడ్డి తెరలేపారు. వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి ఇప్పుడువికేంద్రీకరణ గాలం విసురుతున్నారు.

### సభనిర్వహించే నైతిక హక్కు భూమనకు లేదు

తిరుపతిలో రాయలసీమ ఆత్మగౌరవ సభ నిర్వహించేందుకు భూమన కరుణాకర్‌రెడ్డికి నైతిక హక్కు లేదని అమర్నాథ్‌రెడ్డి విమర్శించారు. ఆయన మాటలు యథాతథంగా... ప్రతిపక్షంలో ఉన్నప్పుడు రాయలసీమ ప్రతినిధిగా భూమన మాట్లాడిన మాటలు ఒకసారి గుర్తుతెచ్చుకోవాలని కోరుతున్నా. ఎన్టీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు తెలుగు గంగ, గాలేరు-నగరి, హంద్రీనీవాలకు పునాదులువేశారు. కాలక్రమంలో రాయలసీమ అభివృద్ధికి కొన్నిప్రయత్నాలు జరిగాయి. 49 మంది వైసీపీ ఎమ్మెల్యేలు రాయలసీమ ప్రాంతం అభివృద్ధికి ఏం చేశారో ఒకసారి ఆత్మవిమర్శ చేసుకోవాలి. రాయలసీమ సాగునీటి ప్రాజెక్టుల గురించి పల్లెత్తు మాట మాట్లాడని వైసీపీ నాయకులు నేడు రాయలసీమ అభివృద్ధిగురించి మాట్లాడడం దెయ్యాలు వేదాలు వల్లించినట్లుంది. రాష్ట్రానికి రాజధానిగా అమరావతి ఉండకూడదనే దురుద్దేశం తప్ప వైసీపీ నేతలకు రాయలసీమ అభివృ ద్ధిపై ఏమాత్రం చిత్తశుద్ధి లేదు.

### హంద్రీ నీవాకు మేం చేసిన ఖర్చు రూ.5,738 కోట్లు

ఈ ప్రభుత్వం పెట్టిన ఖర్చు రూ.504 కోట్లు

మా ప్రభుత్వ హయాంలో హంద్రీ నీవాకు రూ.5,738 కోట్లు ఖర్చు చేస్తే, వైసీపీ ప్రభుత్వం ఖర్చు చేసింది కేవలం రూ.504 కోట్లు. తెలుగు గంగపై కేవలం రూ.184 కోట్లు ఖర్చు చేసిన దిక్కుమాలిన ప్రభుత్వం వైసీపీ. గాలేరు-నగరిపై ఎంత ఖర్చు చేశారో ప్రజలకు చెప్పగలరా? మోదీ దత్తపుత్రుడిగా చెప్పుకుంటున్న జగన్‌రెడ్డి గాలేరు-నగరి ఫారెస్టు క్లియరెన్సులు కూడా తేలేకపోయారు. వైసీపీ ప్రభుత్వం పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటరీకి నయాపైసా ఖర్చు చేయలేదు. తెలంగాణ కాళేశ్వరం ప్రాజెక్టుకు వ్యతిరేకంగా పోరాటం చేశామని చెప్పుకునే జగన్‌రెడ్డి అదే కాళేశ్వరం ప్రాజెక్టు ప్రారంభానికి ఎందుకు వెళ్లారో చెప్పగలరా? సొంత నియోజకవర్గం కుప్పం కంటే ముందుగా పులివెందులకు నీళ్లిస్తామని చెప్పిమాట ప్రకారం గండికోట ఎత్తిపోతల పథకం ద్వారా పులివెందులకు నీళ్లిచ్చిన ఘనత చంద్రబాబుది. కానీ, మూడున్నరేళ్లలో నిర్వాసితులను జగన్ రెడ్డి ఆదుకున్న పాపాన పోలేదు. రాయలసీమ ఎత్తిపోతలపథకంపై గ్రీన్ ట్రిబ్యునల్ లేవనెత్తిన అంశాలపై జగన్‌రెడ్డి ఏంచేశారో చెప్పాలి. ఆంధ్రాకు అపర భగీరథుడు వైఎస్ఆర్ అని చెప్పుకుంటున్న మీరు...కృష్ణా మిగులు జలాలు మేం కోరబోం అని రాజశేఖర్‌రెడ్డి కేంద్రానికి ఎందుకు లేఖ రాసారో చెప్పగలరా? సాగునీటికి సంబంధించి తండ్రిని మించి అన్యాయం చేసిన వ్యక్తిగా జగన్‌రెడ్డి చరిత్రలో మిగిలిపోతారు. కృష్ణా, గోదావరి పై ఉన్న అన్ని హక్కులు కేంద్రం చేతుల్లో పెట్టిన వ్యక్తి జగన్‌రెడ్డి. రాయలసీమ ప్రాంత ప్రజలకు జగన్ రెడ్డి క్షమాపణ చెప్పాలి.

### వైసీపీ పాలనలో ఒక్క పరిశ్రమ రాలేదు

రాయలసీమకు గత టీడీపీ ప్రభుత్వంలో తెచ్చిన పరిశ్రమలు తప్ప ఈ మూడున్నరేళ్లలో వైసీపీ ప్రభుత్వం ఒక్క కొత్త పరిశ్రమ తీసుకురాలేదు. కడప స్టీల్ ప్లాంటును ఒక్క ఏడాదిలో పూర్తిచేస్తానని చెప్పిన జగన్ రెడ్డి దాని ప్రహరిగోడ కూడా నిర్మించలేక పోయారు. స్టీల్ ప్లాంటుకు భూములిచ్చిన రైతులకు కనీసం నష్టపరిహారం కూడా చెల్లించలేని అసమర్థుడు జగన్ రెడ్డి. కడప జిల్లా కొప్పర్తి పారిశ్రామిక జోన్ కు ఎన్ని పరిశ్రమలు తీసుకొచ్చాడో జగన్ చెప్పగలడా? తెలుగుదేశం ప్రభుత్వం అనంతపురంకు కియా తీసుకొచ్చింది. చిత్తూరుకు 2 ఎలక్ట్రానిక్ మాన్యుఫ్యాక్చరింగ్ క్లస్టర్లు (ఈఎంసీ) తీసుకొచ్చాం. ఇందులో నాడు రిలయన్స్ కు భూములు కేటాయిస్తే, వైసీపీ వచ్చిన తర్వాత వారిని తరిమేశారు. అపోలో టైర్స్, హీరో మోటార్స్ లాంటి దిగ్గజ సంస్థలను తీసుకొచ్చిన ఘనత తెలుగుదేశం ప్రభుత్వానిది. కర్నూలు జిల్లాకు అనేక ఎనర్జీ ప్రాజెక్టులు తీసుకొచ్చాం. రాష్ట్రంలో అతిపెద్ద టాక్స్ పేయర్ అయిన అమర్ రాజా సంస్థను కూడా బెదిరించి తరిమే ప్రయత్నం చేశారు. రాయచోటి నుంచి మదనపల్లి గుండా బెంగుళూరుకు రైల్వే లైను ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఈ రైల్వే లైనుకు సంబంధించి వైసీపీ ప్రభుత్వం చేసింది గుండుసున్నా.

### సీమవాసులే సీమకు అన్యాయం చేస్తున్నారు

రాయలసీమలో పుట్టి, పెరిగి ప్రజా ప్రతినిధులుగా ఉండి అన్యాయం చేస్తున్నారు. వైసీపీ నాయకులు రాజధాని అవసరం లేదనడం నిజంగా సిగ్గుపడాల్సిన విషయం. టీడీపీ ప్రవేశపెట్టిన పథకాలకు రంగులు పూసే కార్యక్రమాలు మాత్రమే వైసీపీ నాయకులు చేశారు. గ్రామాల్లో కనిపించే వాటర్ ట్యాంకులు, బిల్డింగులు టీడీపీ హయాంలో కట్టించినవే. వైసీపీ మొదలుపెట్టిన పనులు మొండి గోడలుగానే ఉన్నాయి. మాట తప్పను, మడమ తిప్పను అని చెప్పుకునే జగన్ అమరావతి రాజధాని విషయంలో 30 వేల ఎకరాలకు తక్కువ లేకుండా రాజధానిని స్వాగతిస్తున్నామని చెప్పి మాట మార్చారు.అమరావతికి మద్దతు పలకలేదు, మూడు రాజధానులకు వెళ్తున్నానంటున్నారు. చేతకాక రాజధానిని కోల్డ్‌స్టోరేజ్‌లో వేసే కార్యక్రమం చేస్తున్నారు. ఎక్కడా రాజధానిని కట్టలేని దౌర్భాగ్య స్థితిలో ప్రభుత్వం ఉంది. తమ చేతకానితనాన్ని కప్పిపుచ్చుకోవడానికే తిరుపతిలో సభాకార్యక్రమం పెట్టారు. రాష్ట్రానికి ఆర్థికంగా ఎంతో ఉపయోగపడే కార్యక్రమాలు చంద్రబాబునాయుడు చేశారు. రాయలసీమలోని 4జిల్లాలను అభివృద్ధి చేశారు. తండ్రి, కొడుకులు ఇద్దరూ రాయలసీమకు అన్యాయం చేశారని అమర్నాధ్ రెడ్డి మండిపడ్డారు.

# జగన్ జమానాలో సాక్షి పాలెగాళ్లు

- ఆర్థిక నేరస్థుడి పాలనలో ప్రజాధనం దోపిడీ
- ప్రజలు ఆమోదించిన రాజధాని అమరావతి
- మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు

అమరావతి, అక్టోబరు 29(చైతన్యరథం): జగన్ జమానాలో సాక్షి పాలేగాళ్లకు లక్షల్లో ప్రజా ధనం జీతాలుగా దోచిపెడుతున్నారని మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు మండిపడ్డారు. మంగళగిరిలోని టీడీపీ జాతీయ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆయన మాటలు యథాతథంగా... జగన్ పాలనలో ఆర్థిక పరిస్థితి కంచే చేను మేసినట్లుగా తయారైంది. ప్రభుత్వం డబ్బులు ఇవ్వటంలేదని ఆరోగ్యశ్రీ కింద చికిత్స చేసేవారు రోగులను వెనక్కి పంపుతున్నారు. ఒక ఆర్థిక నేరస్థుడు రాష్ట్ర ముఖ్యమంత్రి అయితే ఎలా వుంటుందో రాష్ట్ర ప్రజలు ప్రత్యక్షంగా చూస్తు న్నారు. జగన్ హయాంలో రాష్ట్రంలో అవినీతి పెచ్చు మీరింది. అవినీతి నుంచి పుట్టిన పుత్రిక సాక్షి పత్రిక, ఛానల్. సాక్షి పత్రిక, ఛానల్ ఏర్పాటుకి రూ.1200 కోట్లు వివిధ మార్గాల్లో ఏ విధంగా క్విడ్ ప్రోకోగా వచ్చాయో అందరికీ తెలిసిన విషయమే. ప్రభుత్వ ఆధీనంలో సాక్షి కేంద్ర కార్యాలయం, బ్రాంచ్ కార్యాల యాలు పనిచేస్తున్నాయి. ద

దేశంలోని ఏ రాష్ట్రంలోను ఇలాంటి పరిస్థితులు లేవు. ప్రజాధన మంతా సాక్షికి దోచిపెడు తున్నారు. ప్రభుత్వ ధనంతో సాక్షి సిబ్బందిని నడుపు తున్నారు. రైతు భరోసా కేంద్రాలు నిష్పక్షపాతంగా ఎక్కడా పనిచేయడంలేదు. రాజకీయ లబ్ధికోసం ఆడు తున్న డ్రామాయే తప్ప మూడు రాజధానులు నిర్మించ లేరు. రాయలసీమలో వైసీపీకి ఎక్కడా గౌరవంలేదు.

## ప్రజలు ఆమోదించిన రాజధాని అమరావతి

అమరావతిని రాజధానిగా ప్రజలు ఎప్పుడో ఆమోదించారు. అమరావతే రాజధాని, ఇక్కడే ఇల్లు కడుతున్నానని చెప్పిన జగన్ ఆ తరువాత మాట మార్చారు. మూడు రాజధానులు ఒక డ్రామా అని ప్రజలకు అర్థమైంది. ఇక్కడే రాజధాని అని నమ్మబలకడంతోనే రాజధానిలో కూడా ఆయనకు ఓట్లు వేశారు. చంద్రబాబు పరిపాలన చూశాం, ఒకసారి జగన్ పరిపాలన కూడా చూద్దామనే ఉద్దేశంతో ప్రజలు వైసీపీకి ఓట్లు వేశారు. నేడు అదే తాడికొండ, మంగళగిరిలో రాజీనామా చేసి వచ్చి పోటీ చేస్తే మాట తప్పిన జగన్‌కు ప్రజలు ఏ విధంగా తీర్పు ఇస్తారో తెలుస్తుంది. ఒకే రాజధాని అని తెలుగుదేశం ఒకే మాట మీద ఉంది. జగన్మోహన్ రెడ్డిని ఎప్పు డెప్పుడు ఇంటికి పంపించాలా అని రాష్ట్ర ప్రజలు ఎదురుచూస్తున్నారు. అబద్ధాలు చెప్పిన వారిలో జగన్‌రెడ్డిని మించిన వారే లేరు. ఆరోగ్యశ్రీ బిల్లులు ఎక్కడా పెండింగ్ లేవు, ఎప్పటికప్పుడు క్లియర్ చేస్తున్నామని జగన్ చెబుతున్నారు. ఆరోగ్యశ్రీకి 600 కోట్ల రూపాయలు రాష్ట్ర వ్యాప్తంగా బకాయిలు ఉన్నాయి. ఆరోగ్యశ్రీకి ఐదు సంవత్సరాల కింద నిర్ణయించిన ధరలే ఇప్పటికీ ఉన్నాయి. ధరల్లో విపరీతమైన మార్పులు వచ్చాయి. ఆరోగ్యశ్రీకి చెల్లించే నిధులలో కూడా సవరణ చేయాల్సిన అవసరం ఉంది.



## బలవంతంగా సాక్షి పేపర్ కొనుగోలు

వాలంటీర్లు తప్పకుండా సాక్షి పేపర్ ని కొనాలని నిబంధన పెట్టి ప్రభుత్వ ధనాన్ని వృధా చేస్తున్నారు. సచివాలయాలు, మున్సిపాలిటీలు, పంచాయతీ కార్యాలయాలు తప్పకుండా సాక్షి పత్రిక కొనాలని జీవో విడుదల చేశారు. తప్పకుండా ఆ పత్రికనే వేయించుకోవాలని నిబంధన పెట్టారు. ఎన్నికలకు ముందు టీడీపీ ప్రభుత్వం కమ్మ సామాజిక వర్గానికి చెందిన 35 మంది డీఎస్పీలను నియమించిందని వైసీపీ నాయకులు ఒక గ్లోబల్ ప్రచారం చేశారు. నేడు వైసీపీ ప్రభుత్వం ఎనిమిది వందల యాభై నాలుగు పోస్టులను ఒకే సామాజిక వర్గానికి కట్టబెట్టింది. సాక్షిలో పనిచేసిన వారిని ప్రభుత్వ సలహాదారులుగా, ప్రెస్ అకాడమీ చైర్మన్‌గా, కాంట్రాక్టు ఔట్ సోర్సింగ్ సిబ్బందిగా తీసుకుంటు న్నారు. జగన్మోహన్‌రెడ్డి క్విడ్ ప్రోకోలో సిద్ధహస్తుడు. ప్రజాధనాన్ని సాక్షి నడపడానికి కట్టబెడుతున్నారు.

రాజకీయ ప్రయోజనాలు తప్ప అభివృద్ధిలో ఒక్క అడుగు కూడా ముందుకు వేయడంలేదు. కూల్చడాన్ని ప్రారంభించిన జగన్‌రెడ్డి ఎక్కడా కట్టడాల్ని ప్రారంభించలేదు. భవిష్యత్తు బాగుపడాలనుకునేవారు, రాష్ట్ర ఆదాయం పెరగాలని కోరుకునేవారు ఎవరూ జగన్మోహన్ రెడ్డి ట్రాప్‌లోపడరు. జగన్మోహన్‌రెడ్డి ప్రజాదరణ కోల్పోయారు.

మూడు ప్రాంతాల మధ్య చిచ్చు పెట్టి ఏదో ఒక విధంగా మళ్లీ రాజకీయ లబ్ధి పొందాలనే దురాలోచనలో జగన్ ఉన్నారు. మూడు రాజధానులు నిర్మిస్తాడన్న నమ్మకం ప్రజల్లో లేదు. అమరావతిలో 90 శాతం పూర్తయిన భవనాలను పూర్తి చేయలేని జగన్ మూడు రాజధానులు నిర్మిస్తానంటే నమ్మరు. ఈ విషయంలో ప్రధాని జోక్యం చేసుకోవాలి. ఇప్పటికే చాలా ఆలస్యమైంది. రాష్ట్రంలోని 5 కోట్ల మంది ప్రజలతోపాటు ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగు ప్రజలు ఎందుకు ప్రధాని జోక్యం చేసుకోవడం ఓలేదని ఆలోచిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం అనుకుంటే అమరావతి నిర్మాణం ముందుకెళ్లే అవకాశం వుందని ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు.

# సలహాదారులతో ప్రయోజనం శూన్యం : బూరగడ్డ వేదవ్యాస్

ముఖ్య మంత్రికి అనేక మంది సలహాదారులు ఉన్నా ఏమీ ఉపయోగం లేదని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ డిప్యూటీ స్పీకర్ బూరగడ్డ వేదవ్యాస్ చెప్పారు. సలహాదారులకు కొన్ని కోట్ల రూపాయలు ప్రజాధనాన్ని దోచిపెడుతున్నారన్నారు. ప్రభుత్వానికి ఉపయోగకరమైన సలహాలేమీ వారు ఇవ్వడంలేదని చెప్పారు. ముఖ్యమంత్రి మాటలకు ఎలాంటి నిబద్ధత లేదని, ఆయన ఏం మాట్లాడినా కరెక్టు కాదని జనం అనుకుంటున్నట్లు తెలిపారు. సజ్జల రామకృష్ణారెడ్డికి నెలకు రూ.15 లక్షలిస్తున్నారని, ఎందుకు ఇస్తున్నారని ప్రశ్నించారు. ఇంతవరకు రాష్ట్రాభివృద్ధికి ఏం సలహాలిచ్చారో తెలపాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో నియంతృత్వ పాలన సాగుతోందని మండిపడ్డారు. మండలాల్లో, జిల్లాపరిషత్‌లలో, మున్సిపాల్టీల్లో సాక్షి పత్రికే కొనాలడం మంచి పద్ధతి కాదని హితవు పలికారు. గ్రామ సచివాలయాలకు మూడు నాలుగు సాక్షి పేపర్లు పంపడం ప్రజా ధనాన్ని వృధా చేయడమేనన్నారు. ప్రతి వాలంటీర్ కి సాక్షి పేపర్ వేస్తున్నట్లు తెలిపారు. ఆ డబ్బులు వాలంటీర్ జీతంలో నుండి కట్ చేస్తున్నారన్నారు. అడ్వర్ టైజ్‌మెంట్ రూపంలో సాక్షి పత్రికకు, సాక్షి టీవీకి కొన్ని కోట్ల రూపాయలు అప్పణంగా వెళ్తున్నాయని, ఈ విషయం ప్రజలందరికీ తెలుసని చెప్పారు. వైసీపీ



నాయకులు ప్రజాస్వామ్యాన్ని మంటగలిపారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో నియంతృత్వపు పాలన నడుస్తోందన్నారు. దేవులపల్లి అమర్ రాష్ట్ర విభజన సమయంలో విషపూరిత వ్యాఖ్యలు చేశారని, అటువంటి వ్యక్తిని సాక్షి పత్రికలో పనిచేశారనే ఒక్క కారణంతో అతనికి క్యాబినెట్ ర్యాంక్ ఇచ్చి నెలకు రూ.3 లక్షల ఇస్తున్నట్లు తెలిపారు. ఇదంతా ప్రజాధనమేనని గ్రహించాలని వేదవ్యాస్ చెప్పారు.

# స్టోన్ క్రషర్ కబ్జాచేసిన వారిపై చర్యలు తీసుకోండి!

## చీఫ్ సెక్రటరీకి చంద్రబాబునాయుడు లేఖ

అమరావతి(చైతన్యరథం), అక్టోబర్ 29: పలమనేరు నియోజకవర్గంలో కొలసానపల్లి గ్రామంలో ప్రైవేటు వ్యక్తికి చెందిన స్టోన్ క్రషర్ కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సమీర్ శర్మకి ఆయన ఒక లేఖరాశారు. రాష్ట్రంలో ప్రభుత్వ, ప్రైవేటు ఆస్తులను ఆక్రమించి... అధికారంలో ఉన్న వారు చట్టాన్ని ఉల్లంఘిస్తుంటే వారికి మద్దతుగా అధికారుల ఉండడం ఆందోళన కలిగిస్తోంది. పలమనేరు నియోజకవర్గంలో కొలసానపల్లి గ్రామంలో 1.170 హెక్టార్ల భూమిలో శ్రీ వెంకటేశ్వర స్టోన్ క్రషర్ జనార్ధన్ నాయుడుమైనింగ్ లీజు కలిగి ఉన్నారు. 2020 జూన్ లో స్థానిక వైసీపీ ఎమ్మెల్యే, ఆయన బావమరిది మైనింగ్ ప్రాంతాన్ని ఆక్రమించుకున్నారు. యంత్రాలను, స్టోన్ క్రషర్ ను, టిప్పర్లను దౌర్జన్యంగా



ఉపయోగించుకుంటూ గత రెండు సంవత్సరాలుగా కోట్ల రూపాయలు ఆర్జించారు. తన ఆస్తులను ఆక్రమించారని ఫిర్యాదుదారు జిల్లా ఎస్పీకి, విద్యుత్, మైనింగ్ శాఖలకు, రెవెన్యూ వారికి అందరికీ ఫిర్యాదులు చేసినా ఏ విధమైన చర్యలు లేవు. ఫిర్యాదుదారుడు అప్పుతో కొన్న వాహనాలకు వాయిదాలు కూడా చెల్లించనందున ఫైనాన్స్ కంపెనీలు కోర్టులో అతనిపై దావాలు వేశాయి. ఆక్రమణదారులు గత 22 నెలలుగా విద్యుత్ బిల్లు చెల్లించనందున బకాయిలు రూ.25 లక్షలు దాటి పోయాయి. తన క్రషర్ ఆక్రమణలో ఉందని, విద్యుత్ బిల్లులు కట్టనందున భవిష్యత్ లో తనకు భారీ పెనాల్టీ పడే అవకాశం ఉన్నందున వెంటనే విద్యుత్ నిలిపివేయాలని అర్థించినా విద్యుత్ శాఖ చర్యలు తీసుకోలేదు. విద్యుత్ నిలిపివెయ్యాలని విద్యుత్ శాఖపై హైకోర్టులో కేసు వేశారంటే రాష్ట్రంలో పాలన ఏ విధంగా ఉందో అర్ధమవుతుంది. ఈ రోజుకు కూడా మైనింగ్ అధికారులు గానీ, ఇతర అధికారులు గాని లైసెన్స్ ఫీజులు చెల్లించలేదని ఏ చర్యలు తీసుకోలేదు. ఒకప్పుడు సుపరిపాలనకు పేరొందిన రాష్ట్ర అధికారులు ఇప్పుడు చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో భాగస్వాములు కావడం ఆందోళన కలిగిస్తోంది. పరిపాలన ఇలాగే కొనసాగి ప్రైవేటు ఆస్తులకు రక్షణ లేక కోర్టులను ఆశ్రయించాలంటే సామాన్యుల జీవితం దుర్భరం అవుతుంది. ఈ విషయమై విచారణ జరిపించి బాధితుడి న్యాయం చేయాలని చంద్రబాబునాయుడు కోరారు.

# జగన్‌రెడ్డికి బానిస సంస్థగా సీఐడీ

- నేరస్థుడికి కొమ్ముకాస్తున్న సునీల్ కుమార్
- అంబేద్కరిస్టునని చెప్పుకునే అర్హత ఉందా?
- అదనపు కట్నం కోసం భార్యను వేధించిన శాడిస్టు
- సునీల్ జైలుకెళ్లక తప్పదు
- టీడీపీ అధికార ప్రతినిధి పిల్లి మాణిక్యరావు

అమరావతి, అక్టోబరు 29(చైతన్యరథం): సీఐడీ ముఖ్యమంత్రి జగన్ రెడ్డికి బానిస సంస్థగా మారిందని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి పిల్లి మాణిక్యరావు ధ్వజమెత్తారు. మంగళగిరిలోని టీడీపీ జాతీయ కార్యాలయంలో శనివారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆయన మాటలు యధాతథంగా... సీఐడీ చీఫ్ సునీల్‌కుమార్ జగన్‌రెడ్డికి ఊడిగం చేస్తూ తప్పుడు కేసులతో ప్రజల్ని, ప్రతిపక్షాల్ని వేధిస్తున్నారు. సీఐడీ ప్రతిష్ఠను దిగజార్చి అప్రదిష్ఠపాలు చేస్తున్నారు.దళిత ఉద్యోగులెవరైనా అంబేద్కర్ అడుగుజాడల్లో నడుస్తూ సమాజాభివృద్ధికి పాటు పడుతూ ప్రజలకు మేలుచేస్తారు. కానీ, అంబేద్కరిస్టునని చెప్పుకునే సునీల్‌కుమార్ నేరస్థుడైన జగన్‌రెడ్డికి కొమ్ముకాయటం సిగ్గుచేటు. సునీల్ కుమార్ వ్యవహారశైలితో దళిత జాతి సిగ్గుపడుతోంది.

### అదనపు కట్నం కోసం భార్యను వేధించిన శాడిస్టు

అదనపు కట్నం కోసం కట్టుకున్న భార్యను వేధించిన శాడిస్ట్ సునీల్‌కుమార్. అలాంటి వ్యక్తి అంబేద్కరిస్టు ఎలా అవుతాడు? సునీల్‌కుమార్‌పై అతని భార్యే ఫిర్యాదు చేసింది. అంబేద్కర్ సిద్ధాంతాలు, ఆశయాలంటే దళితజాతి అభ్యున్నతికి,సమాజాభివృద్ధికి పాటు పడాలి. కానీ, సునీల్‌కుమార్ ఉద్యోగాన్ని అడ్డుపెట్టుకుని అవినీతికి పాల్పడుతున్నారు. అంబేద్కర్ మిషన్ అని పెట్టి ఏమైనా సేవచేశారా? దాన్ని అడ్డుపెట్టుకుని



కుల, మతాల మధ్య చిచ్చు పెట్టేలా విద్వేష ప్రసంగాలతో ప్రజల్ని రెచ్చ గొట్టారు. అన్ని కులాలు, మతాల్ని గౌరవించిన వ్యక్తి అంబేద్కర్ పేరుతో సంస్థను స్థాపించి ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టడానికి సిగ్గనిపించటం లేదా? సునీల్‌కుమార్ హిందువుల మనోభావాలు దెబ్బతీసేలా, మత విద్వేషాలు రెచ్చగొట్టేలా వ్యాఖ్యలు చేశారని లీగల్ రైట్స్ అడ్వైజరీ సంస్థ కేంద్ర హోంశాఖకు ఫిర్యాదు చేసింది. అంబేద్కర్ ఇతర మతాల్ని ద్వేషించమని ఏనాడైనా చెప్పారా?

### వైసీపీ పాలనలో దళితులపై దాడులు

వైసీపీ మూడున్నరేళ్ల పాలనలో సుమారు 1000 మందికి పైగా దళితులపై దాడులు,దౌర్జన్యాలు, అత్యాచారాలు, హత్యలు జరిగాయి. రాజమండ్రిలో దళిత యువకుడికి శిరోముండనం,చిత్తూరు జిల్లాలో మద్యం మాఫియాని ప్రశ్నించిన ఓం ప్రతాప్ అనుమానస్పద మృతి, దళిత మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు వంటి సంఘటనల్లో ప్రభుత్వానికి అనుకూలంగా వ్యవహరించటం తప్ప బాధితుల పక్షాన ఎందుకు నిలబడలేదు? సోషల్ మీడియాలో పోస్టులు పెడితే అక్రమ కేసులు పెట్టి హింసిస్తారా? దారపనేని నరేంద్ర, అంకబాబు వంటి వారిపై అక్రమ కేసులు పెట్టి హింసించారు. సోషల్ మీడియాలో పోస్టులు పెడితే అరెస్టు చేస్తున్న సీఐడీ, కుల, మత విద్వేషాలు రెచ్చగొట్టేలా ప్రసంగాలు చేసిన సునీల్ కుమార్ పై కేసు ఎందుకు నమోదు చేయలేదు? డీజీపీ చెప్పాలి. కేంద్ర ప్రభుత్వం సునీల్ కుమార్‌పై చర్యలు తీసుకోవాలి.

### వైఎస్ మృతిలో జగన్ హస్తంపై విచారించే దమ్ము సునీల్‌కు ఉందా?

వైఎస్ మృతిలో జగన్ హస్తం ఉందని నాడు కాంగ్రెస్ నేతలు చెప్పారు. దీనిపై విచారణ చేసి నిజాలు తేల్చే దమ్ము సునీల్ కుమార్‌కి ఉందా? వివేకా హత్య కేసులో నిందితుల్ని పట్టుకోగలరా? పవన్ చెప్పు తీయటంపై స్పందించిన జగన్ వివేకా హత్య కేసుపై ఎందుకు స్పందించటం లేదు? తన తండ్రి హత్య వెనుక సొంత కుటుంబ సభ్యులే ఉన్నారని వివేకానందరెడ్డి కూతురు సునీత చెప్పారు. దీనిపై ఆమె సుప్రీం కోర్టు వెళ్లారు. జగన్ ఎందుకు స్పందించటం లేదు? సునీల్ కుమార్ పిచ్చుకలపై బ్రహ్మాస్త్రం వేయకుండా వివేకా కేసును చాలెంజ్ గా స్వీకరించి నిందితులెవరో తేల్చొచ్చు కదా. ఆ పని ఎందుకు చేయటం లేదు? అర్జునరావు, కాకి మాధవరావు వంటి ఐఏఎస్, ఐపీఎస్ అధికారుల వల్ల దళితులు తలెత్తుకుని తిరిగారు. కానీ, నేడు సునీల్ కుమార్ వ్యవహారశైలితో తలదించుకునే పరిస్థితి ఏర్పడింది. తనపై ఉన్న కేసుల్లో కేంద్రం అరెస్టు చేస్తుందనే భయంతోనే సునీల్ కుమార్ జగన్ రెడ్డి ఊడిగం చేస్తున్నారు. ప్రతిపక్షాలతో పాటు, చివరకు దళితులపై కూడా అక్రమ కేసులు పెట్టి హింసిస్తున్నారు. ఇప్పుడు సునీల్ కుమార్ చేస్తున్న తప్పులకు భవిష్యత్ లో జైలుకెళ్లక తప్పదని పిల్లి మాణిక్యరావు హెచ్చరించారు.

# వసూల్ రాజాగా వెల్లంపల్లి శ్రీనివాస్

**● కార్తీక మాసాన్ని అపవిత్రం చేస్తున్న వైసీపీ నాయకులు ● హిందూ పండగలకు ఇబ్బంది పెడుతున్న వైసీపీ ప్రభుత్వం**

**● టీడీపీ వాణిజ్య విభాగం రాష్ట్ర అధ్యక్షులు దూండి రాకేశ్**



అమరావతి, అక్టోబరు 29(చైతన్యరథం): మాజీ మంత్రి, ఎమ్మెల్యే వెల్లంపల్లి శ్రీనివాస్ వసూల్ రాజాగా మారారని టీడీపీ వాణిజ్య విభాగం రాష్ట్ర అధ్యక్షులు దూండి రాకేశ్ మండిపడ్డారు. అతి పవిత్రమైన కార్తీక మాసాన్ని వైసీపీ నాయకులు అపవిత్రం చేస్తున్నార న్నారు. మంగళగిరిలోని పార్టీ జాతీయకార్యాలయంలో శనివారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆయన మాటలు యథాతథంగా... ఏ పండగ వచ్చినా ప్రజలను వివాదాల్లోకి లాగడం వైసీపీ కి అలవాటైంది. మూడు సంవత్సరాలుగా వినాయక చవితికి ఆంక్షలు పెడుతూ అనేక రకాల ఇబ్బందులు పెట్టారు. దేశవ్యాప్తంగా జరుపుకునే దసరా ఉత్సవా లకు కూడా అనేక ఆంక్షలు పెట్టారు. దుర్గమ్మ అమ్మ వారి దర్శనాలు సరిగా జరగ లేదు. దుర్గమ్మ గుడివద్ద స్క్రీన్‌లపై అన్యమత ప్రచారాలు చేశారు. ఏ పండుగ నూ సుఖంగా చేసుకోనివ్వ లేదు. దేవాదాయశాఖ మాజీ మంత్రి, వన్‌టౌన్ ఎమ్మెల్యే వెల్లంపల్లి శ్రీనివాస్ కొత్తపద్దతికి తెరలేపారు. వెల్లం పల్లి శ్రీనివాస్ వసూల్ రాజాగా మారారు. కార్తీకమాసం పేరుతో పెద్ద ఈవెం ట్ సృష్టించారు. విజయవాడలోని ప్రతిషాప్‌లో వసూళ్ల కార్యక్రమం చేపట్టారు. నీవింతివ్వాలి, నీవింతివ్వాలని నిర్బంధంగా వసూలు చేస్తున్నారు. ముందుగానే బల వంతంగా రసీదులు ఇస్తున్నారు.

ఆ తరువాత దౌర్జన్యంగా వసూళ్లు చేస్తున్నారు. సౌమ్యంగా ఈవెంట్‌కు సహకరించమనడం పద్దతి. రసీదులు రాసేసి జె ట్యాక్స్ వసూలు చేసే పద్దతి సరైం ది కాదు. వసూళ్లకై ఇద్దరు వ్యక్తులను నియమించి వారి ద్వారా ప్రతి షాపుకు రసీదు పంపి డబ్బులు వసూలు చేస్తున్నారు. వెల్లంపల్లి శ్రీనివాస్ ఆర్యవైశ్య నాయకుడిగా ఎదిగి ఆర్యవైశ్య కులాన్ని అడ్డం పెట్టు కొని లబ్ది పొంది వారికి చేసిందేమీ లేదు. రోశయ్య, పొట్టిశ్రీరాములు పేర్లు చెప్పుకుంటూ వైశ్య కులస్థుడ నని చెప్పుకునే నీవు ఏనాడైనా వీరికి న్యాయం చేశా రా? అధికారాన్ని అడ్డం పెట్టుకొని అచారకాలు సృష్టి స్తున్నారు. విజయవాడలో పొట్టి శ్రీరాములు విగ్రహం తొలగించిన చోట మళ్లీ మరో విగ్రహం పెట్టాలని కోరినా స్పందనలేదు. రోశయ్య ను వైసీపీ ప్రభుత్వం అవమానించినా ఎమ్మెల్యే వెల్లం పల్లి శ్రీనివాస్ స్పందించలేదు. వెల్లంపల్లి అనే కలుపు మొక్కని కృష్ణా నదిలో కలిపే రోజులు దగ్గరపడ్డాయి. తెలుగుదేశం పార్టీని విమర్శిస్తే చూస్తూ ఊరుకునేది లేదు.

### విద్యా నిధులు దుర్వినియోగం

పిల్లల అభ్యున్నతి కోసం వాడాల్సిన నిధుల్ని దుర్వినియోగపరుస్తున్నారు. కళాశాల క్లాస్ రూములు, మౌలిక సదుపాయాలకై ఖర్చు పెట్టాల్సిన సొమ్మును కాజేస్తున్నారు. కాలేజీ డబ్బులతో బర్త్ డే ఉత్సవాలు జరుపుకున్నారు. కార్తీక మాస సమారాధనకు కళా శాల డబ్బులు వాడడం వాస్తవం కాదా? మంచిగా ఉండి గోతులు తీస్తున్నారు. ఈ మూడున్నర సంవత్స రాల్లో విజయవాడ అభివృద్ధి శూన్యం. విజయవాడ పరిసరాల్లోని కొండ ప్రాంతాల్లో ఉండే వారికి రోడ్ల సౌలభ్యం లేక ఇబ్బందులు పడుతుంటే ఎమ్మెల్యే పట్టిం చుకోవడంలేదు. పోలీసులను అడ్డంపెట్టుకుని ఆధి పత్యం చలాయిస్తున్నారు. డబ్బులు దండుకోవడం మానాలి. వెల్లంపల్లి శ్రీనివాస్ నోరు అదుపులో పెట్టు కొని మాట్లాడాలి. పద్ధతి మార్చుకుంటే బాగుంటుంది. లేకుంటే ఇబ్బంది పడాల్సి వస్తుంది. ఇప్పటికైనా వ్యాపారస్థుల వద్ద వసూళ్లు మానుకోకపోతే త్వరలో విజయవాడవాసులే బుద్ధి చెబుతారని దూండి రాకేశ్ హెచ్చరించారు.

# మంచిగా చెబుతున్నా... మా కుటుంబం జోలికి రావద్దు

### ఎమ్మెల్యే బియ్యపుకు బొజ్జల సుధీర్ రెడ్డి హెచ్చరిక



శ్రీకాళహస్తి(చైతన్యరథం), అక్టోబర్ 29: మంచిగా చెబుతున్నా.. మా కుటుంబం జోలికి రావద్దు.. ఓపిక నశించింది.. మీకూ కుటుంబాలు ఉన్నాయి. భార్య, పిల్లలు ఉన్నారు. మీ స్వార్థ ప్రయోజనాల కోసం మాపై బురద చల్లడం మంచిది కాదు. మీకంతా జగన్ బుద్ధులే వచ్చాయి. జగన్ లాగా బాబాయి చంపించే క్రూర మనస్తత్వం మాది కాదు. మా చిన్నాన్న బొజ్జల హరినాథరెడ్డి ఎలా చనిపోయారో అందరికీ తెలుసునని శ్రీకాళహస్తి ఇన్‌చార్జి బొజ్జల సుధీర్‌రెడ్డి వైసిపి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన రెడ్డిని తీవ్రంగా హెచ్చరించారు. మా కుటుంబంలో ఒకేసారి ఇద్దరు గొప్ప వ్యక్తులను కోల్పోయి... తీవ్ర మానసిక క్షోభకు గురవుతున్న మాపై నీలాపనిందలు వేయడం మంచిది కాదు. మీరు ప్రత్యక్షంగా మాట్లాడ లేక కార్యకర్తల దగ్గర నీచపు ఆరోపణలు చేయిస్తున్నా రు. భవిష్యత్తులో మీకు ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని అన్నారు. శ్రీకాళహస్తి పట్టణంలోని ఎన్టీఆర్ భవన్ లో శనివారం జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. తన చిన్నాన్న బొజ్జల హరినాథరెడ్డి గుండెపోటుతో చనిపోతే... వైసీపీ నేతలకు వాస్తవం తెలిసినా తనపై ఆరోపణలు చేయడం ఎంతవరకు న్యాయమన్నారు. శ్రీకాళహస్తి శాసనసభ్యులు బియ్యపు మధుసూదనరెడ్డి ఒత్తిడితోనే వైసీపీ నేతలు ఇలాంటి తప్పుడు ఆరోపణలు చేస్తున్నా రన్నారు. ఇలాంటి వారిని గురించి మాట్లాడటం సమ యం వృథా అన్నారు. మా కుటుంబం ఎలాంటిదో శ్రీకాళహస్తి నియోజకవర్గం ప్రజలందరికీ తెలుసన్నా రు. మా కుటుంబంపై అసత్య ఆరోపణలు చేయిస్తున్న బియ్యపు మధుసూదనరెడ్డి చీకటి వ్యవహారాలు మొత్తం తనకు తెలుసన్నారు. బెంగళూరులో ఎలాంటి సెటిల్మెంట్లు చేస్తున్నారో... ఆయన వ్యవహారశైలి బయట పెడితే సమాజంలో తల ఎత్తుకు తిరగలేర న్నారు. ఆయన చీకటి వ్యవహారాలు తెలిస్తే... కుటుం బ సభ్యులే ఆయన్ను ఇంటి నుంచి బయటకు పంపు తారన్నారు. ఎంతో ప్రశాంతంగా ఉండే శ్రీకాళహస్తిలో బియ్యపు మధుసూదనరెడ్డి ఎమ్మెల్యే అయ్యాక శాంతి భద్రతలు పూర్తిగా నశించాయని బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుత పరిస్థితులు బట్టి చూస్తే శ్రీకాళహస్తిలో హత్యలు జరిగే అవకాశం ఉం దని సుధీర్‌రెడ్డి ఆందోళన వ్యక్తంచేశారు. అందుకే ముందు జాగ్రత్తగా తిరుపతి ఎస్పీ పరమేశ్వరరెడ్డి స్వయంగా ఇక్కడ శాంతి భద్రతలను పర్యవేక్షించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. చంద్రిత అనే 16ఏళ్ల బాలి కను వైసీపీకి చెందినవారు అత్యాచారం చేసి అత్యంత కిరాతకంగా హత్య చేస్తే దానిపై ఎమ్మెల్యే బియ్యపు మధుసూదనరెడ్డి కనీసం ఇంతవరకు మాట్లాడక పోవడం బాధాకరమన్నారు. ఇందులో ఉన్న మర్మమేమిటో ప్రజలకు తెలిపాలని ఆయన డిమాండుచేశారు. చంద్రిత హత్య కేసును నీరుగార్చ డానికి అధికార పార్టీ నేతలు స్వయంగా రంగంలోకి దిగారన్నారు. కేసు లేకుండా రాజీ కుదర్చడానికి చంద్రిత తల్లిదండ్రులకు అధికారపార్టీ నేతలు, పోలీ సులు డబ్బు ఎర చూపుతున్నారని బొజ్జల సుధీర్ రెడ్డి

# ఆనారోగ్యశ్రీగా మారిన ఆరోగ్యశ్రీ

## ● సాక్షిలో ప్రకటనలకే ఆరోగ్యశ్రీ నిధులు సరి ● వైద్యరంగాన్ని నిర్లక్ష్యం చేసిన ప్రభుత్వం

## ● జగన్‌రెడ్డి అబద్ధాలు చెప్పడం ఆపాలి ● టీడీపీ అధికార ప్రతినిధి సయ్యద్ రఫీ



అమరావతి, అక్టోబరు 29(చైతన్యరథం): జగన్ రెడ్డి ప్రభుత్వంలో ఆరోగ్యశ్రీ పథకం అనారోగ్యశ్రీగా మారిందని తెలుగుదేశంపార్టీ అధికార ప్రతినిధి సయ్యద్ రఫీ అన్నారు. మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో శని వారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆయన మాటలు యథాతథంగా... కోట్ల రూపాయలతో ప్రభుత్వం ఆరోగ్యశ్రీ పథకంపై ప్రకటనలు ఇస్తోంది. మాటలు కొండంత చేతలు గోరంత అనే రీతిలో జగన్‌రెడ్డి ప్రభుత్వం ఉంది. సాక్షికి పెద్ద ఎత్తున ప్రకటనలు ఇవ్వడానికే ఈ ప్రభుత్వం పనిచేస్తోంది. రాష్ట్రంలో సామాన్యులకు వైద్యం అందని ద్రాక్షలా మారింది. ఏ ఆస్పత్రికి వెళ్లినా డాక్టర్లు ఉండరు. డాక్టర్లు ఉంటే మందులు ఉండవు. మందులుంటే వైద్య పరికరాలుండవు. కొన్నిచోట్ల వైద్య పరికరాలు మూలనపడ్డాయి. జగన్ ప్రభుత్వం సామాన్యులను ప్రభుత్వ వైద్యశాలలకు వెళ్లకుండా చేసింది. వైద్య రంగాన్ని ఈ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసింది. ఆపరేషన్‌లు చేయడం అనేది ఒకకలగా మారింది. ఎక్విప్‌మెంట్లు, మందులు లేనప్పుడు ఆపరేషన్లు ఎలా చేస్తారు? ప్రసవాలే చేయడంలేదు. కుటుంబ నియంత్రణ చికిత్సలు లేవు. మందు బిళ్లలు ఇవ్వలేని పరిస్థితుల్లో రాష్ట్ర ఆస్పత్రులుంటే వేలకోట్లు ఖర్చు పెడుతున్నామని జగన్ చెబుతున్నారు.

### ప్రభుత్వ ఆస్పత్రులపై నమ్మకం కోల్పోయిన ప్రజలు

ఆరోగ్యశ్రీ పథకం పేరుతో ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారు. ముఖ్యమంత్రి సొంత జిల్లాలోనే ఆరోగ్యశ్రీ కింద వైద్యం చేయం అని నెట్‌వర్క్ ఆస్పత్రులు బోర్డు పెట్టాయంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. ప్రభుత్వ ఆస్పత్రులపై ప్రజలు పూర్తిగా నమ్మకం కోల్పోయారు. ప్రైవేటు ఆసుపత్రులను ఆశ్రయించి నగలు, ఆస్తులు కోల్పోతున్నారు. అప్పులపాలౌతున్నారు. ఒక పక్క నిరుద్యోగం, మరో పక్క ఇసుక దొరక్క, పనులు లేక, కట్టడాలు లేక, ఉపాధి లేక ప్రజలు బాధపడుతున్నారు. కనీసం వైద్యం అందించ లేని పరిస్థితుల్లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉంది. ఆరోగ్యశ్రీలో కొత్త చికిత్సలనేది పెద్ద మోసం. ఆరోగ్యశ్రీ కింద ఏడాదికి రూ.2,900 కోట్లు, ఆరోగ్య ఆసరా కింద రూ.400కోట్లు ఖర్చుపెట్టినట్లు సీఎం జగన్‌చెబుతుంటే, అందుకు భిన్నంగా ఆరోగ్యమంత్రి విడదల రజని మూడేళ్లకు రూ.5,900కోట్లుఖర్చు పెట్టామని అసెంబ్లీ వేదికగా చెప్పారు. ఇందులో ఎవరు నిజం చెప్పారు? ఎవరు అబద్ధం చెప్పారు? రాష్ట్ర ప్రభుత్వం చెప్పాలి.

### ఆరోగ్యశ్రీ నిధులు మళ్లింపు

ఆరోగ్యశ్రీ నిధుల్ని మెడికల్ కాలేజీల నిర్మాణం పేరుతో మళ్లించడం ఆరోగ్యశ్రీకి తూట్లు పొడవటమే. మూడేళ్లల్లో వైద్యరంగంలో 46వేల ఉద్యోగాలిచ్చామని ప్రకటనలివ్వడం పచ్చి అబద్ధం. అందులో రెగ్యులర్ ఉద్యోగులు 1,532 మాత్రమే. 10,341 కాంట్రాక్టు ఉద్యోగులకు, 2,114 ఔట్ సోర్సింగ్ ఉద్యోగాలిచ్చి 46 వేల ఉద్యోగాలిచ్చామనడం ప్రజల్ని మోసం చేయడమే. ప్రభుత్వ ఆస్పతుల్లో కరెంటు కోతలతో టార్చిలైట్లు, సెల్ ఫోన్ల వెలుతురులో ఆపరేషన్లు చేసే దుస్థితి ఉంది. 108, 104 సేవలు కరువై కన్నబిడ్డల శవాల్ని తండ్రులే భుజాలపై మోసుకెళ్లిన హృదయ విదారక సంఘటనలు జరిగాయి. ఏజెన్సీ ప్రాంతాల్లో ప్రసవ వేదన పడుతున్న మహిళలకి అంబులెన్సు రాక మంచాలపై పెట్టి కిలో మీటర్ల దూరం మోసుకొస్తున్న సంఘటనలు నిత్యం చూస్తున్నాం. ఆరోగ్యశ్రీ కార్డులు తీసుకొని నెట్‌వర్క్ ఆస్పత్రుల వద్దకు వెళితే 'మా వద్దకు రావద్దు' అని చెబుతున్నారు. కరోనా సమయంలో ఆక్సిజన్ ఇవ్వకుండా అనేక మంది ప్రాణాలు తీశారు. తిరుపతి రుయా ఆస్పత్రిలో ఆక్సిజన్ అందక చనిపోయిన వారి సంఖ్యను బాగా కుదించి చెప్పారు.

### అప్పులు పుట్టే పరిస్థితి లేదు

రాష్ట్ర ప్రభుత్వ అప్పుల కుప్పను చూసి ఏ జాతీయ బ్యాంకు రాష్ట్ర ప్రభుత్వానికి రుణం ఇవ్వడంలేదు. ప్రజా ఆరోగ్యమనేది పడకేసింది. ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలవైపు ప్రజలు చూసే పరిస్థితి లేదు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పరిస్థితి దారుణం. మొబైల్ వాహనాల్లో డాక్టర్లను ఇళ్ల వద్దకు పంపుతామని సగం మంది డాక్టర్లను మొబైల్ ఆరోగ్య కేంద్రాలకు మార్చారు. డాక్టర్లు అందుబాటులో లేక ప్రజలు చాలా ఇక్కట్లు పడుతున్నారు.

టీడీపీ హయాంలో ఈ పథకం కింద వైద్యం ఖర్చు రూ. 5 లక్షలకు పెంచడమే కాకుండా ముఖ్యమంత్రి సహాయ నిధి కింద కోరినంత ఆర్థిక సహాయం చేసేవారు. నేడు ఆ పరిస్థితులు లేవు. విజయవాడ గవర్నమెంట్ ఆస్పత్రిలో అత్యాచారం జరిగితే హోం మినిస్టర్ వచ్చి ఏం జరిగింది అని విలేకరులను అడగం విడ్డూరం. చంద్రబాబు ఆ మహిళను అప్పటికే పరామర్శించారు. పరిస్థితులు ఇలావుంటే రాష్ట్రంలో ప్రజలు ఏవిధంగా వైద్యం పొందగలరు? ఇప్పటికైనా జగన్ అబద్ధాలు చెప్పడం ఆపి, వాస్తవాల్ని చెబితే ప్రజలు నమ్ముతారని సయ్యద్ రఫీ హితవు పలికారు.

## జమ్మలమడుగులో బాదుడే బాదుడు

జమ్మలమడుగు, అక్టోబరు 29(చైతన్యరథం): ముద్దనూరు మండలం ఓబుళపురం గ్రామపంచాయతీలో జమ్మలమడుగు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ చదిపిరాళ్ల భూపేష్ సుబ్బారామిరెడ్డి ఆధ్వర్యంలో బాదుడే బాదుడు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి జాంబాపురం రమణారెడ్డి, ముద్దనూరు మండల అధ్యక్షుడు శివరామిరెడ్డి, కొండాపురం మండల అధ్యక్షుడు గండ్లూరు నాగేశ్వర్ రెడ్డి, ఓబుళపురం గ్రామ నాయకులు మోపురు రామసుబ్బారెడ్డి, రాజారెడ్డి, గుత్తి కృష్ణారెడ్డి, గుత్తి ప్రేమనాథ్‌రెడ్డి, జయసింహారెడ్డి, నరేంద్రనాథ్, విష్ణువర్ధనరెడ్డి, ఎస్సీ కాలనీ పుల్లయ్య, కత్తి గంగరాజు,గంగాదేవి పల్లె , చిన్నరెడ్డి, కేశవ రెడ్డి, చెన్నకేశవరెడ్డి, మంగపట్నం శ్రీధర్‌రెడ్డి, బోడెద్దుల మోహన్ రెడ్డి, జగదీశ్‌రెడ్డి, వినీత్‌రెడ్డి, కృష్ణం నాయుడు, అంకం నాయుడు, మహేశ్వర్‌రెడ్డి, కోడికాండ్ల పల్లె రామకృష్ణారెడ్డి, రవి, శెట్టివారిపల్లె వెంకటసుబ్బారెడ్డి, లక్ష్మీనారాయణ, మురళి,మురళి,కమ్మవారి పల్లిశేఖర్, చింతకుంట నాగిరెడ్డి, బదుగువారి పల్లె ఓబులేసు, కొర్రపాడు రామచంద్రారెడ్డి,సురేష్‌రెడ్డి, శ్రీనివాసులు, రాజశేఖర్, జమాల్, దేనేపల్లె శివారెడ్డి, నాగేంద్ర, వీరాంజనేయరెడ్డి, ఆరవేటి పల్లె రాజానాయుడు, యామవరం వెంకటేశ్వర్‌రెడ్డి, మాదన్నగారిపల్లె రమేష్ నాయుడు, కొండయ్య, రామాంజనేయులు, ఉప్పులూరు పెద్దబాబు, నాగేంద్ర, రాజు గురువాయి పల్లె నరేంద్ర,సుమన్,విజయభాస్కర్ రెడ్డి, కుమార్,కొత్తపల్లె కరుణాకర్ రెడ్డి,ముద్దనూరు టౌన్‌నాయకులు భాస్కర్ రెడ్డి, కాలు,సత్తార్, ఖాలందర్, షేక్ష వాలి, షబ్బీర్, మరియు కొండాపురం నాయకులు సురేష్‌రెడ్డి, బైపిరెడ్డి,నరసింహారెడ్డి, గోరిశెట్టి బాబు,సుబ్రమణ్యం, గిరీషనాథ్,తోట సాయి, సత్య, శివ, రాము, వినోద్, సురేషబాబు,మహబూబ్ బాషా, చంటి, కృష్ణ రెడ్డి,తాళ్ల ప్రొద్దటూరు నాయకులు గోవర్ధన్ రెడ్డి, అంకిరెడ్డి, విష్ణు ప్రసాద్, బుక్కపట్నం నాగశేఖర్ మరియు కలమల్ల నాయకుడు పొన్నా చంద్ర,తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, దేవగుడి కుటుంబ అభిమానులు పాల్గొన్నారు.



# జాతీయం
# NATIONAL NEWS

# ఢిల్లీలో నిర్మాణాలు, కూల్చివేతలపై నిషేధం

## అత్యంత ప్రమాదకర స్థాయిలో గాలిలో నాణ్యత



న్యూఢిల్లీ, అక్టోబరు 29: దీపావళి నుంచి ఢిల్లీలో గాలిలో నాణ్యతా ప్రమాణాలు దారుణంగా పడిపోయాయి. గాలి నాణ్యత, వాతావరణ అంచనా పరిశోధనా వ్యవస్థ (ఎస్ఏఎఫ్ఏఆర్) అందజేసిన డేటా ప్రకారం ఢిల్లీలో శనివారం మధ్యాహ్నానికి ప్రమాదకరస్థాయికి గాలిలో నాణ్యత (ఏక్యూఐ) 381కు దిగజారింది. నోయిడా ప్రాంతంలో పరిస్థితి ఇంకా ప్రమాదకర స్థాయిలో ఉంది.

ఆనంద్ విహార్ ప్రాంతంలో శనివారం అత్యంత ప్రమాదకర స్థాయికి గాలిలో నాణ్యత (ఏక్యూఐ) 457కు దిగజారింది. జాతీయ గాలిలో నాణ్యత ఇండెక్స్ ప్రకారం నోయిడాలో ఇది 'అత్యంత ప్రమాదకర స్థాయి'లో ఉంది. గాలి నాణ్యత నిర్వహణ కమిషన్ వెంటనే చర్యలు చేపట్టింది. దేశ రాజధాని ప్రాంత పరిధిలో భవన నిర్మాణాలు, కూల్చివేతలపై నిషేధం విధించింది. తక్షణం ఈ నిషేధం అమలులోకి వస్తుందని ప్రకటించింది. గాలిలో నాణ్యత మరింత దిగజార కుండా చర్యలు చేపట్టింది. ఢిల్లీలో గాలిలో నాణ్యత గత శుక్రవారం నుంచి పడిపోతుండటం అధికారులలో ఆందోళన మొదలైంది. శ్వాస సంబంధిత సమస్యలతో పాటు పిల్లల కళ్లలో మంటలు సమస్యలు తలెత్తాయి.

# మీరట్‌లో బలవంతంగా 400 మందికి మతమార్పిడి

## 9 మందిపై కేసు నమోదు



మీరట్, అక్టోబరు 29: ఉత్తరప్రదేశ్‌లోని మీరట్ సమీపంలో మగంట్ పూరమ్‌లోని మలిన్ గ్రామంలో కోవిడ్ సమయంలో బలవంతంగా మత మార్పిడులు చేసిన వ్యవహారం వెలుగులోకి వచ్చింది. కోవిడ్ సంక్షోభ సమయంలో ఆదుకుంటామని చెప్పి దాదాపు 400మందిని క్రైస్తవ మతంలోకి బలవంతంగా మార్చారు. ఈ విషయాన్ని బాధితులు బీజేపీ నేత దీపక్ శర్మ దృష్టికి తీసుకువెళ్లారు. ఆయన బాధితులను వెంటబెట్టుకుని బ్రహ్మపురి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఆ ఫిర్యాదు మేరకు తొమ్మిది మందిపై పోలీసులు కేసు నమోదు చేశారు. హిందూ దేవతల విగ్రహాలకు దూరంగా ఉండాలని తమను బలవంత పెట్టారని బాధితులు తమ ఫిర్యాదులో పేర్కొన్నారు. మత మార్పిడి కోసం డబ్బు, ఆహారం ఆశ చూపించారని, ఇప్పుడు క్రైస్తవాన్ని అంగీకరిస్తూ హిందూ దేవతల విగ్రహాలను, పటాలను తొలగించాలని తమపై ఒత్తిడి తెస్తున్నారని వివరించారు. ఈ విషయాన్ని దీపక్ శర్మ సీనియర్ సూపరింటె డెంట్ ఆఫ్ పోలీస్ (ఎస్ఎస్‌పి) రోహిత్ సింగ్ సజ్వాన్, ఎస్పీ పీయూష్ సింగ్‌ల దృష్టికి కూడా తీసుకు వెళ్లారు. క్రైస్తవ మతంలోకి మారేందుకు తమకు ఎన్నో ఆశలు చూపించినట్లు బాధితులు వివరించారు. బాధితుల ఇచ్చిన ఫిర్యాదుపై విచారణ జరిపి తగిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ పీయూష్ సింగ్ తెలిపారు.



ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన శివుని విగ్రహం

# రాజస్థాన్‌లో ఆవిష్కరణ

రాజ్‌సమంద్, అక్టోబరు 29: ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన శివుని విగ్రహాన్ని రాజస్థాన్‌లోని రాజ్‌సమంద్ జిల్లా నాథ్?ద్వారా పట్టణంలో శనివారం ఆవిష్కరించారు. శివుడి 'విశ్వస్వరూపం' పేరుతో 369 అడుగుల ఎత్తున నిర్మించిన ఈ విగ్రహాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి అశోక్ గెహ్లాట్, శాసనసభ స్పీకర్ సీపీ జోషి, ప్రముఖ ఆధ్యాత్మిక గురువు మొరారి బాపు ఆవిష్కరించారు. నవంబరు 6 వరకు తొమ్మిది రోజుల పాటు పలు మతపరమైన, ఆధ్యాత్మిక, సాంస్కృతి కార్యక్రమాలను ఇక్కడ నిర్వహించనున్నారు. ఈ విగ్రహం వద్దకు భక్తులు, యాత్రికులు వెళ్లడానికి 4 లిఫ్ట్, మూడు మెట్లు మార్గాలను ఏర్పాటు చేశారు. భక్తుల కోసం ఒక హాలు కూడా నిర్మించారు. ఈ విగ్రహ నిర్మాణానికి నాలుగున్నరేళ్లు పట్టింది. ఈ విగ్రహాన్ని రూపొందించడానికి 300 మందికిపైగా కళాకారులు శ్రమించారు. ఇందు కోసం మూడు వేల టన్నుల ఉక్కు, ఇనుము, 2.5 లక్షల క్యూబిక్ టన్నుల కాంక్రీటు, ఇసుకను ఉపయోగించారు. నాథ్ ద్వారా పట్టణం ఉదయపూర్ నగరానికి దాదాపు 45 కిలోమీటర్ల దూరంలో ఉంటుంది.




## అమెరికా మధ్యంతర ఎన్నికలతో

# ప్రజాస్వామ్యానికి ప్రమాదం




- నవంబర్ 8న ఎన్నికలపై
- బరాక్ ఒబామా సంచలన వ్యాఖ్యలు
- గవర్నర్ కార్యాలయాలపై పట్టు కోసం పోరు

వాషింగ్టన్: వచ్చేనెల్లో జరిగే మధ్యంతర ఎన్నికలతో అమెరికా ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడుతుందని మాజీ అధ్యక్షుడు బరాక్ ఒబామా ఆందోళన వ్యక్తంచేశారు. డెమోక్రటిక్ పార్టీలో విపరీతమైన ప్రజాదరణ పొందిన వ్యక్తిగా కొనసాగుతున్న బరాక్ ఒబామా జార్జియాలో జరిగిన ఒక భారీ ర్యాలీలో మాట్లాడుతూ కొందరు సిద్ధాంతకర్తల కుట్రను నిరోధించడానికి ప్రతి ఒక్కరూ బయటకు వచ్చి ఓటు వేయాలని అన్నారు.

బ్యాలెట్ పోరులో పైనుంచి కిందవరకు మంచి వ్యక్తులను ఎన్నుకోవాలి. దేశవ్యాప్తంగా మన ప్రజాస్వామ్యాన్ని అణగదొక్కాలని ప్రయత్నించిన కొంతమంది వ్యక్తులు తదుపరి ఎన్నికలను పర్యవేక్షించే కార్యాలయాల కోసం పోటీ పడుతున్నారు. వారు గెలిస్తే ఏమి జరుగుతుందో చెప్పాల్సిన పని లేదని అన్నారు. 2017లో పదవిని విడిచిపెట్టినప్పటి నుండి లో ప్రొఫైల్ మెయింటెయిన్ చేస్తున్న ఒబామా జార్జియాలో జరిగిన ర్యాలీకి గౌరవ అతిథిగా హాజరయ్యారు, ఇక్కడ పది మిలియన్ల డాలర్లతో ఆజ్యం పోసిన రెండు అత్యంత సన్నిహిత పోటీలు అమెరికాను ఆకర్షించాయి.

దక్షిణాది రాష్ట్రంలో ఎన్నుకోబడిన మొట్టమొదటి నల్లజాతి యుఎస్ సెనేటర్ డెమొక్రాట్ రాఫెల్ వార్నాక్, డొనాల్డ్ ట్రంప్ మద్దతు ఉన్న మాజీ అమెరికన్ ఫుట్‌బాల్ స్టార్ హెర్షెల్ వాకర్‌పై తిరిగి ఎన్నికను కోరుతున్నారు. యుఎస్ సెనేట్‌పై ఏ పార్టీ నియంత్రణను పొందుతుందన్నది ఈ ఎన్నికతో తేలిపోనుంది. అధ్యక్షుడు జో బిడెన్ ఎజెండాను ముందుకు తీసుకెళ్లడమా లేదా నిరాశపర్చడమా అన్నది ఈ పోటీ నిర్ణయించగలదు. గవర్నర్ కార్యాలయం కోసం కోసం రిపబ్లికన్ బ్రియాన్ కెంప్, ప్రభావవంతమైన డెమొక్రాట్ స్టాసీ అబ్రమ్స్ ల నడుమ భీకర పోరు జరుగుతోంది. రిపబ్లికన్ పార్టీని 2020 ప్రెసిడెన్షియల్ బ్యాలెట్ రిగ్గింగ్ చేయబడిందని ట్రంప్ చేస్తున్న తప్పుడు వాదనలను ఎండగట్టడంతోపాటు అబార్షన్ హక్కులపై కూడా ఒబామా స్పృశించారు. అమెరికన్లు ఇప్పటికే ఎన్నికలలో ఓటు వేయడం ప్రారంభించారు. ఇది కాంగ్రెస్ యొక్క ఉభయ సభలపై నియంత్రణను నిర్ణయిస్తుంది. అలాగే డజన్ల కొద్దీ రాష్ట్రాలలో గవర్నర్ల భవనాలను ఎవరు పొందాలో కూడా నిర్ణయిస్తుంది. కౌంటీ, రాష్ట్ర స్థాయిల్లో వందలాది ఇతర స్థానాలకు కూడా నవంబర్ 8న ఎన్నికలు జరగనున్నాయి.



## బాగ్దాద్ ఫుట్ బాల్ స్టేడియంలో

# పేలుళ్లు

### 8మంది మృతి, 20మందికి గాయాలు

బాగ్దాద్: ఇరాక్ రాజధాని బాగ్దాద్ లో ఫుట్ బాల్ స్టేడియం, కేఫ్ లలో సంభవించిన భారీ పేలుళ్లలో 8మంది మృతిచెందారు. మరో 20మందికి గాయాలైనట్లు అంతర్గత భద్రత, వైద్య వర్గాల సమాచారం. పేలుడుకు కారణాలు తెలియ రాలేదు. ఇందుకు బాధ్యులమని ఇప్పటి వరకు ఏ ఒక్క సంస్థ ప్రకటించలేదు.

# అమరావతి ఉద్యమానికి ఎన్ఆర్ఐల వితరణ

### ఉలెన్ బ్లాంకెట్లను అందించిన ఎన్ఆర్ఐ సుంకర

న్యూయార్క్: అమరావతి ఉద్యమానికి యుఎస్ఎ ఎన్ఆర్ఐ సుంకర శ్రీనివాసరావు, రేఖ దంపతులు, వారి మిత్రబృందం అమరావతి మహా పాదయాత్రలో పాల్గొంటున్న మహిళలకు 600 ఉలెన్ బ్లాంకెట్లను అందజేశారు.

అమరావతి ఉద్యమానికి తమ గళాన్ని వినిపించి ప్రజలను చైతన్యం చేస్తున్న కళా బృందానికి చెందిన ప్రజాగాయకుడు రమణకు, విశ్రాంత ఎస్పీ శ్రీకాళహస్తి సత్యనారాయణ గారి ద్వారా బ్లాంకెట్లను అందించారు. ఈ సందర్భంగా సుంకర శ్రీనివాసరావు, రేఖ దంపతులను పి.వి.రమణ,వారి బృందం ప్రత్యేకంగా అభినందించారు. అమరావతి ఉద్యమంలో అలుపెరుగని గీతాలతో ప్రజలను చైతన్యం చేస్తున్న ప్రజాగాయకుడు రమణకు శ్రీకాళహస్తి సత్యనారాయణ 5వేల రూపాయల నగదును అందజేశారు.



# అరాచక పాలనను అంతమొందించాలి

● నియోజకవర్గ ప్రజలకు బొరగం శ్రీనివాసులు పిలుపు



పోలవరం (చైతన్యరథం) అక్టోబర్ 29: కుక్కునూరు మండలం, గణపవరం గ్రామంలో జరిగిన బాదుడే బాదుడు కార్యక్రమంలో నియోజకవర్గం కన్వీనర్ బొరగం శ్రీనివాసులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామంలో నాయకులు, కార్యకర్తలతో కలిసి ప్రతి ఇంటికి వెళ్లి జగన్‌రెడ్డి ప్రభుత్వంలో ప్రజలపై మోపుతున్న పన్నుల భారం, పెట్రోల్, డీజిల్, గ్యాస్, నిత్యావసరాల ధరలు మరియు కరెంట్, ఆర్టీసి చార్జీలు పెంపు గురించి మరియు ప్రజలను దొచెస్తున్న విధానాన్ని వివరించి కరపత్రాలు పంపిణీ చేశారు. అనంతరం బొరగం మాట్లాడుతూ రాష్ట్రంలో అరాచక పాలన రాజ్యమేలుతుందని, రాష్ట్రానికి రాజధాని లేకుండా, పోలవరం ప్రాజెక్టు పూర్తి చేయకుండా, కేంద్రం నుండి రావాల్సిన నిధులు అడగకుండా, కేంద్రం ముందు కేసులకు భయపడి రాష్ట్రానికి అన్యాయం చేస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలో అప్పులు తప్ప అభివృద్ధి లేదని, సంక్షేమం పేరుతో సంక్షోభం సృష్టించి రాష్ట్రాన్ని కోలుకోలేని దెబ్బ తీశారని, అరాచక పాలన పోయి రాష్ట్రానికి మంచి భవిష్యత్ ఉండాలన్నా, అభివృద్ధి చెందాలన్నా ఎన్నికలు ఎప్పుడు వచ్చినా తెలుగుదేశం పార్టీని గెలిపించాలని బొరగం శ్రీనివాసులు కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ములిశెట్టి నాగేశ్వరావు, గణపవరం గ్రామ పార్టీ అధ్యక్షులు గాడిద రాంబాబు, రావిగుడెం సర్పంచ్ కుంజా వెంకటమ్మ, పెదరావిగూడెం గ్రామ పార్టీ అధ్యక్షులు భాగం శ్రీను, బొక్కా బాబురావు, కాటారపు సత్యనారయణ, పొలగానీ నాగేశ్వరరావు, పానకాల శ్రీను, వడ్లకుంట నరసింహారావు, పల్లెల పెద్దిరాజు, పల్లెల వెంకటేశ్వర్లు, కొప్పుల సతీష్, పల్లెల నాగేశ్వరరావు, పల్లెల విరాజు, కంపట రాము, కంపట ఈశ్వరమ్మ, కుంజా వేంకటేశ్వర్లు, కుంజా బసవయ్య, కాకాని రమాదేవి, మామిడి రమేష్, పల్లెల సురేష్, చామంతుల వెంకన్న, వేములపల్లి రాజు, పల్లెల రవికుమార్, పల్లెల పుల్లారావు, ఊరకరణం నాగేశ్వర ప్రసాద్, ఊరకరణం తిరుమల కుమార్, పిచ్చుక రాజు, కుంజ భద్రం, కుంజ రమేష్, అంగిరెకుల బాలాజీ, బైగానీ శ్రీనివాస్, చాపర్ల రమేష్, ఏలూరి శివ, బొల్లి నరసింహారావు, బూరం సంతోష్ కుమార్, కొరకాసుల సాయి, డాక్టర్ శేషఅవతారం, వడ్డే శ్రీను, విలాసాగరపు రాంబాబు, పాదం రాము, మాచర్ల రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలి

● జిల్లా తెలుగుయువత కమిటీలో మరో ముగ్గురికి చోటు : సాయికృష్ణ



గుంటూరు (చైతన్యరథం) అక్టోబర్ 29: గుంటూరు జిల్లా తెలుగుయువత అదనపు కమిటీలో నూతనంగా ముగ్గురికి చోటు కల్పిస్తున్నట్లు జిల్లా తెలుగుయువత అధ్యక్షులు రావిపాటి సాయికృష్ణ వెల్లడించారు. జిల్లా తెలుగు యువత ఉపాధ్యక్షులుగా పొన్నూరు నియోజకవర్గం పెదకాకాని మండలానికి చెందిన భీమవరపు హర్షవర్ధన్ రెడ్డి, ప్రత్తిపాడు నియోజకవర్గం గుంటూరు రురల్ మండలానికి చెందిన గుత్తికొండ కిరణ్ యాదవ్ మరియు కార్యదర్శిగా తాడికొండ నియోజకవర్గం మేడికొండూరు మండలానికి చెందిన షేక్ హాసన్‌లు నియమితులైనట్లు సాయికృష్ణ పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యంగా శ్రేణులు పనిచేయాలని సూచించారు. పార్టీ ఆధ్వర్యంలో చేపట్టే కార్యక్రమాలకు ప్రతి ఒక్కరూ పాల్గొవాలని సూచించారు. నూతనంగా పదవులు పొందిన కమిటి సభ్యులకి ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగుయువత ఉపాధ్యక్షులు షేక్ ఫిరోజ్, గుంటూరు జిల్లా తెలుగుయువత అధికార ప్రతినిధులు షేక్ షకూర్, తప్పెట్ల ప్రదీప్ చంద్, ప్రచార కార్యదర్శి చెరుకుపల్లి నాగరాజు, తెలుగుయువత నాయకులు షేక్ సైదా, వినోద్, సునీల్, నవీన్, బాషా, మున్నా, వివేక్ తదితరులు పాల్గొన్నారు.

# నాడు ముద్దులు... నేడు గుద్దులు

● పెదకాకాని మండల పరిధిలో టీడీపీ శ్రేణుల బాదుడే బాదుడు



పొన్నూరు (చైతన్యరథం) అక్టోబర్ 29: రాష్ట్రంలో జగన్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటినుంచి అన్ని వస్తువులపై ధరలు పెంచి ప్రజల రక్తం తాగుతున్నారని పెదకాకాని మండల టీడీపీ నేతలు ఆరోపించారు. నియోజకవర్గ ఇన్‌ఛార్జ్, పార్టీ సీనియర్ నేత ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ ఆదేశాల మేరకు శనివారం టీడీపీ నేతలు మండలంలోని పలు గ్రామాల్లో బాదుడే బాదుడు కార్యక్రమం నిర్వహించారు. గోళ్లమూడి, ఉప్పలపాడు, రామచంద్రాపురం గ్రామాల్లో టీడీపీ శ్రేణులు ఇంటింటికి తిరిగి ప్రభుత్వ అరాచకాల్ని ఎండగడుతూ రూపొందించిన కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు నేతలు మాట్లాడుతూ... మూడున్నరేళ్ల జగన్‌రెడ్డి పాలనలో రాష్ట్రం సర్వనాశమైందని, నిత్యావసర సరుకులు, నూనె, పప్పు, ఉప్పు, చింతపండు ఇలా అన్ని రేట్లు విపరీతంగా పెంచారని అన్నారు. ఆర్టీసీ చార్జీలు, పెట్రోల్, గ్యాస్, కరెంటు చార్జీలు ఒకటి మీద ఒకటి పెంచుకుంటూ పోవడంతో పేద ప్రజలు బ్రతకడమే కష్టంగా మారిందన్నారు. ప్రతిపక్షంలో ఉండగా ముద్దులు పెట్టిన జగన్‌రెడ్డి అధికారంలోకి వచ్చాక పిడి గుద్దులు గుద్దుతున్నారని అన్నారు. బాదుడేబాదుడు కార్యక్రమం ద్వారా ప్రజలకు జగన్మోహన్‌రెడ్డి చేస్తున్న దోపిడిని వివరించే ప్రయత్నం చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పెదకాకాని మండలంలోని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర, పార్లమెంట్, నియోజకవర్గం, మండల, నాయకులు, అనుబంధ విభాగాల నాయకులు, కార్యకర్తలు, మద్దతుదారులు, ధూళిపాళ్ళ అభిమానులు, గ్రామ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# టీడీపీ గెలుపుకు యూనిట్ ఇన్‌ఛార్జ్‌ల కృషి ఎంతో అవసరం : మాలేపాటి సుబ్బానాయుడు



కావలి (చైతన్యరథం) అక్టోబర్ 29: వచ్చే ఎన్నికల్లో టీడీపీ గెలుపుకు యూనిట్ ఇన్‌ఛార్జ్‌ల కృషి ఎంతో అవసరమని నియోజకవర్గ టీడీపీ నేత మాలేపాటి సుబ్బానాయుడు వ్యాఖ్యానించారు. శనివారం కావలి తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు 3వ క్లస్టర్ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో యూనిట్ ఇన్‌ఛార్జ్‌లు, బూత్ కన్వీనర్లు, వార్డు అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, వార్డు ముఖ్య నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుబ్బానాయుడు మాట్లాడుతూ... తెలుగుదేశం పార్టీ గెలుపుకి తమ వంతుగా అందించు సలహాలను స్వీకరించారు. ప్రతి కార్యకర్త రోజులో ఒక గంట పార్టీకి పనిచేస్తే మన గెలుపు సులభతరం అవుతుందని వచ్చిన వారికి సూచించారు. ఎన్నికల్లో ఓటర్ల చేర్పులు గురించి ప్రతి ఒక్కరు భాధ్యత తీసుకొని క్లస్టర్ పరిధిలోని బూత్ ఇన్‌చార్జ్ లు సమిష్టిగా కృషి చేసి ఓటు అర్హత ఉన్న వారి అందరికి పట్టభద్రుల ఎన్నిక ఓటర్లు జాబితాలో నమోదు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో కావలి పట్టణ తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు, జిల్లా పార్టీ అధికార ప్రతినిధి బొగ్గవరపు శ్రీనివాసరావు, యూనిట్ ఇన్చార్జులు కావేటి శివకుమార్, షేక్ షానవాజ్, మల్లెల రమణయ్య, రాష్ట్ర వాణిజ్య విభాగం అధికార ప్రతినిధి తటవర్తి వాసు, జిల్లా వాణిజ్య విభాగం అధికార ప్రతినిధి జ్వాల చంద్రశేఖర రావు, వార్డు అధ్యక్షులు కావేటి చిన్నకోటయ్య, పల్లపు కుమార్, సీనియర్ పార్టీ నాయకులు పల్లపు మోహన్, బూత్ కన్వీనర్లు పల్లపు ప్రసాద్, పసుపులేటి చంద్రశేఖర్, ప్రళయకావేరి కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

## రుషికొండ భూముల్లో అక్రమాలకు పాల్పడిన వారు జైలుకెళ్లడం ఖాయం

● మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్



అరకు (చైతన్యరథం) అక్టోబర్ 29: అల్లూరి సీతారామరాజు జిల్లా ఋషికొండ భూముల్లో జరిగిన అక్రమాలను నిలదీయడానికి వెళ్తున్నా తెలుగుదేశం పార్టీ అరకు నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ బృందాన్ని పోలీసులు గృహనిర్బంధం చేయడం తెలిసిందే... దీంతో శనివారం సైతం శ్రావణ్‌కుమార్ తన కార్యాలయం ఆరుబయట కుర్చుని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం ఏర్పాటైన దగ్గర నుంచి రాష్ట్రంలో అవినీతి అక్రమాలు, భూదందాలు పెరిగిపోయాయని విశాఖలో ఉన్న ఋషికొండ ఎంత ప్రసిద్ధి గలదని, కానీ వైసిపి నాయకులు కబ్జా చేయడం వైసిపి గుండాయిజానికి నిదర్శమన్నారు. రుషికొండ భూముల్లో అక్రమాలకు పాల్పడిన వారు త్వరలోనే జైలుకెళ్లడం ఖాయమన్నారు. ప్రజా సమస్యలపై టీడీపీ పోరాటం చేస్తుంటే, వారి గొంతునొక్కే కార్యక్రమం అధికార ప్రభుత్వం చేపట్టిందన్నారు. వైసిపి ప్రభుత్వ అక్రమ నిర్బంధలకు భయపడేది లేదని, గిరిజన ప్రాంతాల్లో కూడా అక్రమ మైనింగ్ జరగడం బాధాకరమన్నారు. కేంద్ర అటవీ శాఖ,పర్యావరణ శాఖ గ్రామసభలు, పిసా కమిటీల తీర్మానాలు లేకుండానే చింతపల్లి ప్రాంతాల్లో హైడ్రాల్ పవర్ ప్రాజెక్ట్‌కు వైసిపి ప్రభుత్వ సహకారంతోనే భూపరిశీలన చేస్తున్నారని, ఇది ప్రజా వ్యతిరేక నిర్ణయం కాదా? అని శ్రావణ్ కుమార్ ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్టీ సెల్ ఆర్గనైజర్ సెక్రటరీ సాగర సుబ్బారావు, అరకు పార్లమెంట్ అధికార ప్రతినిధి బాకురు వెంకటరమణ రాజు, అరకు పార్లమెంట్ టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షుడు తామర్ల సత్యనారయణ, అరకు పార్లమెంట్ మహిళ ప్రధాన కార్యదర్శి సాగర సత్యవతి, దారెల సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి, బి.బొడ్డపుట్టు సూపర్ సర్పంచ్ పాడి బాలన్న, తాడేపుట్టు సూపర్ సర్పంచ్ సోమెలి లక్ష్మయ్య, హుకుంపేట మండల ప్రధాన కార్యదర్శి శిరగం సూర్యకాంతం, పెదబయలు మండల ప్రధాన కార్యదర్శి కొర్ర నాగేశ్వరరావు, గూడ వార్డు మెంబర్ రాంబాబు, అరకు నియోజకవర్గ ఐటీడీపి కో కన్వీనర్ ఉబ్బెట్టీ శివ సాగర్ టీడీపీ సీనియర్ నాయకులు మర్రిచెట్టు అప్పలనాయుడు, త్రినాథ్, మురళి, రాజు, రామమూర్తి, జర్సింగి భరత్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలపై జగన్‌రెడ్డి బాదుడే బాదుడు... దంచుడే దంచుడు

● వినుకొండలో జీవీ ఆంజనేయులు ఆధ్వర్యంలో బాదుడే బాదుడు



వినుకొండ (చైతన్యరథం) అక్టోబర్ 29: రాష్ట్ర ప్రభుత్వం ప్రజలపై బాదుడే బాదుడు.. దంచుడే దంచుడు అనే కొత్త పథకాన్ని ప్రవేశపెట్టిందని పల్నాడు జిల్లా టీడీపీ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు ఆగ్రహం వ్యక్తం చేశారు. టీడీపీ అధిష్టానం పిలుపుమేరకు రాష్ట్రంలో భారీగా పెరిగిన ఆర్టీసీ, విద్యుత్ చార్జీలు, నిత్యావసర సరుకుల ధరలు, చెత్త, ఇంటి పన్ను ఇలా ప్రతి కుటుంబం నుంచి రూ.లక్ష దోచుకుంటున్నారని ఆరోపించారు. శనివారం వినుకొండ మండలంలోని చక్రాయపాలెం, రాజనాయక్ తండా తదితర గ్రామాల్లో నిర్వహించిన బాదుడే ఆదుడు కార్యక్రమంలో జీవీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పెరిగిన విద్యుత్ చార్జీలతో పాటు విద్యుత్ కోతలకు రాష్ట్ర ప్రజలు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారని ఆరోపించారు. జగన్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రాష్ట్రంలో అన్ని రంగాలను నాశనం చేశారని ధ్వజమెత్తారు. పెరిగిన నిత్యావసరాలతో పాటు, విద్యుత్ ఛార్జీలు, ఆర్టీసీ ఛార్జీలు వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు. జగన్‌రెడ్డి చేపడుతున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ రూపొందించిన ప్రత్యేక కరపత్రాలను ఇంటింటికి తిరిగి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మంగళగిరిలో 142వ రోజు కొనసాగిన అన్న క్యాంటీన్



మంగళగిరి (చైతన్యరథం) అక్టోబర్ 29: పేదవాడికి ఆకలి తీర్చడమే టీడీపీ లక్ష్యమని, కానీ జగన్‌రెడ్డి పేదల నోటి దగ్గర ముద్దను లాగేస్తున్నారని టీడీపీ నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళగిరిలో టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్ వద్ద ప్రజలకు 142వ రోజు పేదలకు భోజనం అందజేశారు. దాత గొనేపూడి కోటేశ్వరరావు జ్ఞాపకార్థం గొనేపూడి కోటి (యూఎస్ఏ) సహకారంతో శనివారం పేదలకు భోజనం అందించారు.

## దోచుకోవడం దాచుకోవడమే లక్ష్యంగా వైసీపీ పాలన

● వర్ల కుమార్ రాజా ఆగ్రహం



పామర్రు (చైతన్యరథం) అక్టోబర్ 29: జగన్‌రెడ్డి పాలనలో సామాన్యుడి బతుకు భారంగా మారిందని, నిత్యం ప్రజలపై భారాలు, పన్నుల మోతతో ప్రజల్ని పీక్కుతింటున్నారని పామర్రు నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ వర్ల కుమార్ రాజా ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం పామర్రు టౌన్ 19వ వార్డ్‌లో నిర్వహించిన బాదుడే బాదుడు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానికులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వైసీపీ మూడున్నరేళ్ల పాలనలో సాధించింది శూన్యమని దోచుకోవడమే లక్ష్యంగా జగన్‌రెడ్డి పాలన సాగుతోందన్నారు. సంక్షేమం పేరుతో రాష్ట్రాన్ని దోచేస్తున్న జగన్‌రెడ్డికి ప్రజలే సరైన సమయంలో తగిన బుద్ధి చెబుతారని వర్ల కుమార్ రాజా వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో పామర్రు టౌన్ సెక్రటరీ మరియు 19వ వార్డ్ మెంబెర్ మంతెన రామాంజనేయులు, టీడీపీ సీనియర్ నాయకులు పార్లమెంట్ తెలుగు రైతు నాయకులు వల్లూరిపల్లి గణేష్, పామర్తి శేఖర్, దాలపర్తి ప్రసాద్, తుంగల చిన్న అంజయ్య, వీరంకి వెంకటేశ్వరరావు, కంభం భీమయ్య, దుర్గారావు, తెలుగుయువత నాయకులు సందీప్ స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అయ్యప్పలకు వట్టికుంట చారిటబుల్ ట్రస్ట్ ఉదార సాయం



పెదకూరపాడు (చైతన్యరథం) అక్టోబర్ 29: ప్రముఖ సామాజిక సేవా సంస్థ వట్టికుంట చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పెదకూరపాడు నియోజకర్గంలోని అయ్యప్పస్వాముల అన్నదాన నిమిత్తం 41రోజుల దీక్షకు సరిపడా ఉచితంగా బియ్యం అందజేశారు. ట్రస్ట్ వ్యవస్థాపకులు, టీడీపీ నేత వట్టికుంట శేషగిరిరావు ఆదేశాల మేరకు ట్రస్ట్ సభ్యులు పెదకూరపాడు నియోజకర్గంలోని ధరణికోటకు 40 క్వింటాలు, అచ్చంపేటకు 41 క్వింటాలు, క్రోసూరుకు 41 క్వింటాలు, బెల్లంకొండకు 15 క్వింటాలతో పాటు మండల కేంద్రాల్లోని పలు గ్రామాల్లోని అయ్యప్ప స్వాములకు మొత్తం 150 క్వింటాల బియ్యం ఉదార సాయం చేశారు. సామాజిక సేవ అందించడంలో వట్టికుంట చారిటబుల్ ట్రస్ట్ ఎప్పుడూ ముందుంటుందని సభ్యులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు పాల్గొన్నారు.

# ఆస్తులు దోచుకోవడం కోసమే రాజధానిగా విశాఖ




విశాఖ (చైతన్యరథం) అక్టోబర్ 29: ప్రజాస్వామ్య బద్ధంగా తాము చేపట్టిన నిరసన కార్యక్రమాన్ని ప్రభుత్వం, పోలీసులు అడ్డుకోవడం దుర్మార్గమని టీడీపీ నేత పల్లా శ్రీనివాస్ ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజధాని పేరుతో విశాఖను దోచుకుంటున్నారని, వాస్తవాలు ప్రపంచానికి తెలియజేసేలా టీడీపీ పోరుబాటకు పిలుపునిస్తే జగన్‌రెడ్డి తన అధికారాన్ని ఉపయోగించి అడ్డుకున్నారని అన్నారు. సెక్షన్ 30 అమల్లో ఉందని రుషికొండకు వెళ్లొద్దని జోడుగుళ్లపాలెం నుంచి రుషికొండ వరకూ, తిమ్మాపురం నుంచి రుషికొండ వరకూ జన సంచారాన్ని ఆపాల్సిన అవసరమొచ్చిందని ప్రశ్నించారు. పోలీస్ నిబంధనల వల్ల ప్రజలు అనేక ఇబ్బందులు పడ్డారని, రోజంతా పోలీస్ పహారా కాయడం, తాము వెళ్లి ఆందోళన చేసిన దానికంటే పోలీసు ఆంక్షల వల్లే ఎక్కువ జనజీవనానికి అంతరాయం ఏర్పడిందన్నారు. రుషికొండను తవ్వి సీఎం క్యాంప్ కార్యాలయం నిర్మించాలని చూడటం

● పల్లా శ్రీనివాస్ ఆగ్రహం

సిగ్గుచేటున్నారు. ప్రకృతి ప్రసాధించిన కొండలను ప్రభుత్వమే దౌర్జన్యంగా కొల్లుగొడుతుంటే ప్రతిపక్షాలు చూస్తూ కూర్చోవాలా? అని పల్లా శ్రీనివాసరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్యయుతంగా నిరసన తెలపే హక్కే లేనపుడు ఎగ్జిక్యూటివ్ రాజధాని విశాఖకు తీసుకురావడం వల్ల వచ్చే ఉపయోగం ఏంటో చెప్పాలన్నారు. అసెంబ్లీలో శాసనాలు చేయకుండా ఇష్టారీతిన నిర్మాణాలు చేపట్టడం ఎంతవరకు సబబు అని నిలదీశారు. శాంతియుతంగా చేపట్టే ఏ నిరసననైనా అడ్డుకోవడం మంచిదికాదని, రాష్ట్ర ప్రభుత్వ దోపిడిని ప్రజలకు తెలియజేసే వరకు తమ పోరాటం ఆగదన్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.డి నజీర్ మాట్లాడుతూ... నిన్నటి సంఘటనతో పోలీసులు మరోసారి వైసిపికి సేవకులుగా మారిపోయారనే విషయం స్పష్టమైందన్నారు. పోలీసులతో ప్రజలను ఇబ్బందులకు గురిచేసిన ప్రభుత్వం, ఫారెస్ట్ ల్యాండ్‌లో ఇష్టం వచ్చినట్లు తవ్వకాలు చేస్తారా? అని ప్రశ్నించారు. రాష్ట్ర కార్యదర్శి లొడగల కృష్ణ మాట్లాడుతూ మూడు రాజధానుల బిల్లును ఉపసంహరించుకుని ఎగ్జిక్యూటివ్ రాజధాని ఎలా తెస్తారు? రుషికొండను తవ్వగా వచ్చిన మట్టిని తీరం వెంబడి ఎలా వేస్తారు? చట్టాలు అమలు కావా అని నిలదీశారు. ఈ సమావేశంలో విశాఖ అధికార ప్రతినిధి ఆళ్ల శ్రీనివాస్ రావు, వలిశెట్టి తాతాజీ, పాడుగు కుమార్, నడిగట్ల శంకర్రావు, కోనేటి సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# వక్ఫ్ బోర్డు ఆస్తులు కాపాడటంలో ప్రభుత్వం విఫలం

● ఆగ్రహం వ్యక్తం చేసిన మన్నూరు అక్బర్




కడప (చైతన్యరథం) అక్టోబర్ 29: వక్ఫ్ బోర్డు ఆస్తులు కాపాడడంలో వైసీపీ ప్రభత్వం పూర్తిగా విఫలమైందని జిల్లా అధికార ప్రతినిధి మన్నూరు అక్బర్ ఆవేదన వ్యక్తం చేశారు. కడపలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ఉమ్మడి కడప జిల్లాలో వక్ఫ్ గజిట్ ప్రకారం 1927.40 ఎకరాలు భూమి ఉందని, ఆ భూమి వైసీపీ ప్రభుత్వంలో రక్షణ లేకుండా పోయినదన్నారు. కడప నగరంలో 58.82 ఎకరాలు వక్ఫ్ భూమి అక్రమణలకు గురైందని, దొంగ రిజిస్ట్రేషన్లతో పలువురు ఇప్పటికే భూమిని కొట్టేసి లీజుకు ఇచ్చేస్తున్నారని, అడ్డుకోవాల్సిన ప్రభుత్వమే దోపిడి దారులకు వంతపాడటం బాధాకరమన్నారు. జిల్లాలోని వక్ఫ్ భూములను కాపాడటంలో డిప్యూటీ అంజద్‌బాషా పూర్తిగా విఫలమైయారని, జిల్లా యంత్రాంగం సైతం ఈ విషయంలో పట్టనట్లు వ్యవహరించడం దారుణమన్నారు. టీడీపీ ప్రభుత్వంలో వక్ఫ్ బోర్డు ఆస్తులను కాపాడాలనే ఉద్దేశంతో జీవో 18 ద్వారా జిల్లా ప్రొటెక్షన్ కమిటీలో జిల్లా కలెక్టర్, ఎస్పీ, జాయింట్ కలెక్టర్, డీఆర్వో ఇలా 12 మంది అధికారులతో మూడు నెలలకొసారి సమీక్ష జరిపి చర్యలు తీసుకోవాల్సి ఉండగా అధికారులు ఇంత వరకు ఆ విషయాన్ని పట్టించుకోలేదన్నారు. ఇప్పటికైనా అన్యాక్రంతమైన వక్ఫ్‌బోర్డు ఆస్తులు కాపాడాలని, లేని పక్షంలో రాష్ట్రంలోని మైనార్టీల ఆధ్వర్యంలో పెద్దఎత్తున పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు సయ్యద్ రహిమాన్, రాజంపేట అబ్దుల్ సలాం, దర్బార్ పాల్గొన్నారు.

# ప్రజా వ్యతిరేక పాలనకు చరమగీతం పాడాలి : ముద్దరబోయిన



నూజివీడు (చైతన్యరథం) అక్టోబర్ 29: ప్రజా వ్యతిరేక పాలనకు ప్రతిఒక్కరూ చరమగీతం పాడాల్సిన అవసరం ఉందని నియోజకవర్గ టీడీపీ నేత ముద్దరబోయిన వెంకటేశ్వరరావు శ్రేణులకు పిలుపునిచ్చారు. మన-ఇంటికి మన-ముద్దరబోయిన కార్యక్రమంలో భాగంగా శనివారం నూజివీడు పట్టణం 13,14 వార్డులలో ఆయన పర్యటించారు. ఈ మేరకు ఇంటింటికి కరపత్రాలు పంపిణీ చేశారు. జగన్‌రెడ్డి ప్రభుత్వం చేస్తున్న ప్రజావ్యతిరేక పాలనను ప్రజలకు తెలియజేసి వారిని చైతన్య పరచడమే లక్ష్యంగా కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు. జగన్‌రెడ్డి అధికారంలోకి వచ్చాక సామాన్యులు బతికే పరిస్థితి లేదని, నిత్యం ప్రజలపై పన్నులు, భారాలు వేస్తూ ప్రజల్ని పీక్కుతింటున్నారని అన్నారు. రాష్ట్రంలో అరాచకం తప్ప అభివృద్ధి శూన్యమని, రాష్ట్రాభివృద్ధి ఒక్క టీడీపీతోనే సాధ్యమన్న ఆయన వచ్చే ఎన్నికల్లో టీడీపీని అధికారంలోకి తీసుకురావడం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి పల్లి నాగరాజు, తెలుగుదేశం పార్టీ మాజీ అధ్యక్షులు గోపిశెట్టి చంద్రశేఖర్ వీరకుమార్, పట్టణ క్లస్టర్ ఇన్‌ఛార్జ్ మండ శ్రీను, కౌన్సిలర్ దాసరి స్వామి, మాజీ కౌన్సిలర్ పాదం సత్యనారాయణ, కందుపల్లి చెన్నారావు, వేమూరి కృష్ణ, రాష్ట్ర బీసీ సెల్ నాయకులు తలవంటి రాజశేఖర్,13వ వార్డ్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు లాగు కుమార్ బాబు, కొడవటి భాస్కర్‌రావు, 14 వార్డ్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బొడ్డు రాజు, మెదురి రంగారావు, మరీదు నాగేంద్రరావు, షేక్ వజీర్, రాయి రంగారావు, షేక్ సుభాని, గోళ్ళ చింతలు, కాటూరి దుర్గాప్రసాద్, షేక్ మునాఫ్, షేక్ జిలానీ, ముళ్ళపూడి రామారావు, కందోజి, తురక మాణిక్యాలరావు, తుమ్మలవల్లి అశోక్, తల్లిబోయిన కృష్ణ, వందేటి వెంకటేశ్వరరావు, నల్లిబోయిన కోటేశ్వరావు, కల్వకొల్లు కృష్ణ, తేనేటి కిరణ్, మునగాల నాగమల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# బీసీలపై దాడి దుర్మార్గం : చదలవాడ అరవిందబాబు

వినుకొండ (చైతన్యరథం) అక్టోబర్ 29: వినుకొండ నియోజకవర్గం, నూజెండ్ల మండలం ఉప్పలపాడు గ్రామంలో వేబ్రిడ్జి పేరుతో బీసీ మహిళలకు చెందిన నివాస స్థలాన్ని దౌర్జన్యంగా అక్రమణలకు గురిచేయడం దుర్మార్గమని నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ చదలవాడ అరవిందబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీసుల దాడిలో గాయపడిన టీడీపీ బీసీ సెల్ నాయకుడు గోవిందరాజులును శనివారం నరసరావుపేట పట్టణంలో కడియాల హాస్పిటల్ నందు టీడీపీ నేతలు చదలవాడ అరవిందబాబు, కడియాల వెంకటేశ్వరరావు, మన్నవ మోహన్ కృష్ణ, నల్లపాటి రాము, కడియాల రమేష్, కొట్ట కిరణ్, గొట్టిపాటి జనార్ధన్‌బాబు, న్యాయవాదులు చెన్నుపాటి నాగేశ్వరరావు, అలీ బాషాలు పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉప్పలపాడు గ్రామంలో ఇళ్ల మధ్య 4 సెంట్ల స్థలంలో వేబ్రిడ్జి నిర్మాణం పేరుతో బాధితుల్ని వేధించడం, అధికారాన్ని అడ్డంపెట్టుకొని పోలీసుల చేత దౌర్జన్యం చేయించడం దారుణమన్నారు. బీసీలపై అధికార పార్టీ చేపడుతున్న దౌర్జన్యకాండను ఖండించారు.



## రైతు సమస్యలు పరిష్కరించడంతో ప్రభుత్వం విఫలం

● పాదయాత్రకు ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తోంది : వర్మ



పిఠాపురం (చైతన్యరథం) అక్టోబర్ 29: అమరావతి రైతుల సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మాజీ ఎమ్మెల్యే ఎస్.వీ.ఎస్ వర్మ పేర్కొన్నారు. అమరావతి రైతుల పాదయాత్రకు ప్రజల నుంచి పెద్దఎత్తున మద్దతు లభిస్తోందని, ప్రభుత్వం కావాలనే పోలీసులతో ఉద్యమాన్ని అణిచివేసే కుట్ర చేస్తోందన్నారు. హైకోర్టు తీర్పును సైతం ఉల్లంఘిస్తూ పోలీసులు రైతులను అనేక ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజా సమస్యలు పరిష్కరించడంలో స్థానిక ఎమ్మెల్యే కనీస చొరవ చూపించడం లేదని, ప్రజలకు ప్రధాన అవసరాలైన తాగునీరు, రోడ్లు, విద్యుత్ వంటి మౌలిక వసతులు కల్పనకు కృషి చేయకపోవడం బాధాకరమన్నారు. నియోజకవర్గంలోని అనేక గ్రామాల్లో, మున్సిపాలిటీలలో రోడ్లు అధ్వనంగా తయారైయ్యాయన్నారు. ఎక్కడికక్కడ గుంతలు పడిన రోడ్లపై ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని అయినా ప్రజాప్రతినిధులు పట్టించుకోవడం లేదన్నారు. ప్రతి గ్రామంలో ప్రజా సమస్యలు వినడానికి గడపగడపకి ఎమ్మెల్యేలు వెళ్లాలని ముఖ్యమంత్రి చెప్పినప్పటికి నియోజకవర్గ ఎమ్మెల్యే మాత్రం గ్రామాల్లో పర్యటించడం లేదన్నారు. గడపగడపకు కార్యక్రమం చేపడితే ఎక్కడ జనం తిరగబడతారో అనే భయంతో నియోజకవర్గ ఎమ్మెల్యే ఇంటికే పరిమితమైయ్యారన్నారు. నియోజకవర్గంలో అనేక సమస్యలు ఉన్నాయని, ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిఠాపురం మండల, టౌన్ అధ్యక్షులు మరియు గొల్లప్రోలు, పిఠాపురం మండల మాజీ జెడ్పీటీసీ కౌన్సిలర్‌లు, మరియు నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జగన్ పుణ్యామా అని స్వర్ణాంధ్ర గంజాయి ఆంధ్రాగా మారింది : దేవినేని ఉమా

● విజయవాడ రూరల్ మండలం, జక్కంపూడి కాలనీలో పర్యటన



విజయవాడ (చైతన్యరథం) అక్టోబర్ 29: విజయవాడ రూరల్ మండలం జక్కంపూడి కాలనీ వాసులు, మహిళలు సమస్యలను ఏకరువు పెట్టారు. తెలుగుదేశం పార్టీ ఆత్మీయ సమావేశాల్లో భాగంగా జక్కంపూడి వైఎస్ఆర్ కాలనీలోని 114 నుండి 116 మరియు 162 నుండి 169 బ్లాకుల్లో స్థానికులతో దేవినేని ఉమా శనివారం సమావేశాలు నిర్వహించారు. మహిళలు సమస్యలను వివరించారు. వాటర్ ట్యాంకులో పిల్లి పడి చనిపోతే ఆ నీళ్లనే రెండు రోజులుగా తాగామని, మంచినీళ్లకు చాలా ఇబ్బందులు పడాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. డ్రైనేజీలు తీయక పొంగిపొర్లిపోతున్నాయని, పారిశుద్ధ్య సమస్యలతో సతమతమవుతున్నట్లు వివరించారు. కాలనీలో పందులు, కుక్కలు స్వైర విహారం చేస్తుండగా, గంజాయి బ్లేడ్ బ్యాచ్‌లు మహిళలను భయాందోళనకు గురి చేస్తున్నారని తెలిపారు. అనంతరం ఉమా మాట్లాడుతూ, దున్నపోతు ప్రభుత్వాన్ని ముళ్లకర్రతో పొడుస్తున్నా మొద్దు నిద్ర వీడటం లేదని, కాలనీ ప్రజల సమస్యల గొంతుకను నా గొంతుకగా చేసుకొని వినిపిస్తున్నా చెవిటి ప్రభుత్వానికి వినిపించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేసారు. జక్కంపూడి కాలనీలో సమస్యలపై పాలకులకు చలనం లేదన్నారు. గంజాయి బ్యాచ్ విన్యాసాలు చేస్తున్నా, మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్‌కు ఏమాత్రం పట్టడంలేదని విమర్శించారు. అర్ధరాత్రి దాటితే గంజాయి, బ్లేడ్ బ్యాచ్ ఆగడాలకు అడ్డూ అదుపూ ఉండటంలేదన్నారు. ఇంత జరుగుతున్నా, పోలీసులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. తక్షణం కాలనీ సమస్యలను పరిష్కరించకుంటే రోడ్డెక్కుతానని ఉమా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో స్థానికులు కొండా జ్యోత్స్న, మిద్దిపాటి లక్ష్మి, మొహ్మద్ బాషా, తోటకూర రాజు, గద్దల రాణి, జక్కంపూడి పార్టీ నేతలు గద్దల శివాజీ, అన్నం హనుమంతరావు, బోయిన సుబ్రహ్మణ్యం, పోలుదాసు వెంకట రమణ, షేక్ వలీ, దాసరి శ్రీనివాసరావు, దాసరి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## పట్టభద్రులంతా తప్పక ఓటు నమోదు చేయించుకోవాలి

● మాదినేని ఉమామహేశ్వరనాయుడు అభ్యర్థన



కళ్యాణదుర్గం: పట్టభద్రులంతా తప్పక తమ ఓటును నమోదు చేయించుకోవాలని నియోజకవర్గ టీడీపీ నేత మాదినేని ఉమామహేశ్వరనాయుడు సూచించారు. శనివారం అనంతపురం జిల్లా, కళ్యాణదుర్గం నియోజక వర్గంలోని పట్టభద్రులంతా ఎమ్మెల్సీ ఎన్నికల కోసం తమ ఓటు తప్పకుండా నమోదు చేయించుకుని తెలుగుదేశం పార్టీకి సహకరించాలని కోరారు. పట్టణంలోని జ్ఞాన భారతి, గోల్డెన్ బెల్స్, వివేకానంద విద్యా సంస్థలలో పని చేస్తున్న పట్టభద్రులను కలిసి టీడీపీ నేతలు వచ్చే ఎమ్మెల్సీ ఎన్నికల్లో తమ పార్టీకు సహకరించాలని కోరారు. తమతోపాటు మిగిలిన స్నేహితులతో కూడా ఎమ్మెల్సీ ఎన్నికల కోసం ఓటర్ల జాబితాలో నమోదు చేయించుకోమని తెలిపి ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై చర్చించారు. రాబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తప్పకుండా టీడీపీ బలపరుస్తున్న అభ్యర్థిని గెలిపించి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ దొడగట్ట నారాయణ, పట్టణ అధ్యక్షుడు మురళి, జిల్లా కార్యదర్శి తలారి సత్యప్ప, గోళ్ల ఎంపీటీసీ ఓబయ్య, రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి విరుపాక్షి, టిక్కి గోవిందు, రాజశేఖర్, హనుమంతు రాయుడు, ఇమ్రాన్, మల్లయ్య, రాజు, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ పేరు మార్పుతోనే జగన్‌రెడ్డి ప్రభుత్వానికి పతనం ఆరంభం : పల్లె రఘునాథ్‌రెడ్డి



సత్యసాయి జిల్లా (చైతన్యరథం) అక్టోబర్ 29: ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ పేరు మార్పుతోనే వైసీపీ ప్రభుత్వానికి పతనం ప్రారంభమైందని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ పేరు మార్పును నిరసిస్తూ కొత్తచెరువు మండల కేంద్రంలో శనివారం చేపట్టిన రిలే నిరాహారదీక్షకు మాజీ మంత్రి పుట్టపర్తి నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ పల్లె రఘునాథ్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ పేరును అలాగే కొనసాగించాలని జగన్ రెడ్డి ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వం దిగిరాకపోతే న్యాయ పోరాటం చేస్తామని పల్లె హెచ్చరించారు. ఈ ప్రభుత్వంలో కొత్తగా ఏర్పాటు చేసే మద్యం షాపులు, బార్లకు రెస్టారెంట్లకు, వైఎస్ జగన్ పేరు లేదా భారతీ పేర్లను పెట్టుకోవాలని సూచించారు. భవిష్యత్‌లో ప్రతి ఇంట్లో పుట్టబోయే బిడ్డ కూడా వైఎస్ జగన్ పేరు పెట్టుకోవాలని ప్రభుత్వం నుంచి జీవో ఇస్తాడేమోనని మాజీ మంత్రి ఎద్దేవా చేశారు. ఈ వైసీపీ మూడేళ్ల పాలనలో ప్రజలకు చేసిన అభివృద్ధి ఏదీ లేదన్నారు. జగన్‌రెడ్డి ప్రభుత్వంలో విధ్వంసం, అరాచకం, ప్రతిపక్ష నేతలపై అరెస్టులు తప్ప జరిగిన అభివృద్ధి శూన్యమన్నారు. స్థానిక ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి ఈ నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి ఏదైనా ఉందా అని ప్రశ్నించారు. పుట్టపర్తి నియోజకవర్గంలో 195 చెరువులకు నీళ్లు తీసుకొస్తామని గతంలో హామీ ఇచ్చి ఆయన అధికారంలోకి వచ్చాక దాన్ని గాలికి వదిలేసాడన్నారు. చంద్రబాబు అధికారంలోకి వచ్చిన వెంటనే ఆ కార్యక్రమాన్ని టీడీపీ శ్రీకారం చుడుతుందని పేర్కొన్నారు. వైసీపీ మూడేళ్ల పాలనలో మద్యం ఇసుక సిమెంట్ ధరలు పిచ్చలువిడిగా పెరిగిపోయాయని గుర్తు చేశారు. జగన్ రెడ్డి పాలనలో ప్రజలపై విధించిన వివిధ రకాల జె ట్యాక్స్ కారణంగా ప్రజలు అనేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. విశాఖలో కోట్లాది రూపాయల భూములను కొట్టేసేందుకు జగన్ ప్రభుత్వం అమరావతి రాజధాని నిర్మాణాన్ని నిలిపివేసి విశాఖలో పరిపాలన రాజధాని పెడతామని ప్రజలను పక్కదారి పట్టిస్తున్నారని గుర్తుచేశారు. ఏపీకి జీవనాడైనా పోలవరాన్ని నిర్మాణం చేపట్టకుండా వైసీపీ ప్రభుత్వం సర్వనాశనం చేసిందని మండిపడ్డారు. విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అని నినాదంతో సాధించుకున్న ఉక్కు కర్మాగారాని సైతం ప్రైవేటుపరం చేసిన కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీయాల్సిన జగన్ రెడ్డి మోడీ వద్ద మోకరిల్లుతున్నారని పేర్కొన్నారు. పుట్టపర్తి నియోజకవర్గంలో టిడిపి హయాంలో జరిగిన అభివృద్ధి తప్ప ఈ మూడేళ్ల పాలనలో ఏది జరగలేదన్నారు. రైతులకు గత హయాంలో రావాల్సిన పంట నష్ట పరిహారం రూ.1236 కోట్లు ఇంతవరకు ప్రభుత్వం చెల్లించలేదని ప్రశ్నించారు. రాయలసీమ పట్టభద్రుల టిడిపి ఎమ్మెల్సీ అభ్యర్థి పులివెందులకు చెందిన భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డిని ఈపట్టభద్రులు ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

# గాయపడిన మహిళకు టీడీపీ నేతల ఆర్థిక సాయం



మోపిదేవి (చైతన్యరథం) అక్టోబర్ 29: ఇటీవల జరిగిన ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన వేముల కోటేశ్వరమ్మకు స్థానిక టీడీపీ నేతలు రూ.15 వేలు ఆర్థిక సాయమందించారు. శనివారం సాయంత్రం వెంకటాపురం గ్రామంలోని కోటేశ్వరమ్మ ఇంటి వద్దకు జడ్పీటీసీ సభ్యులు మెడబలిమి మల్లిఖార్జునరావు, పార్టీ నాయకులు పరుచూరి శ్రీనివాసరావు, పలువురు పార్టీ శ్రేణులు ఆమెను పరామర్శించారు. ఇటీవల అవనిగడ్డలో జరిగిన ముఖ్యమంత్రి బహిరంగ సభలో తీవ్రంగా గాయపడిన కోటేశ్వరమ్మను పరామర్శించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. కూలీ పని చేసుకుని జీవనం సాగిస్తుందని, ప్రస్తుతం కాలు విరిగి తీవ్రం గాయపడటంతో జీవనాధారం కోల్పోయినట్లు పరిసర కుటుంబాల వారు టీడీపీ నేతల దృష్టికి తీసుకొచ్చారు. స్పందించిన పార్టీ నాయకులు మెడబలిమి మల్లిఖార్జునరావు, పరుచూరి శ్రీనివాసరావులు రూ.15 వేల నగదును సహాయంగా అందజేశారు. జీవనాధారానికి అవసరమైన నిత్యావసర సరుకులు, బియ్యం కోటేశ్వరమ్మ కోలుకునే వరకు అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ టీడీపీ అధ్యక్షులు గొరిపర్తి వేణుగోపాలకృష్ణ, పార్టీ నాయకులు గొరిపర్తి కోటేశ్వరరావు, కొల్లి కిషోర్, నారగం ప్రసాద్, గంజాల పరందామయ్య, కొమ్ము కోటేశ్వరరావు, మల్లిబాబు, తదితరులు ఉన్నారు.

# టీడీపీ సానుభూతిపరుల నిర్మాణాలు కూల్చడం దారుణం



కాజీపేట (చైతన్యరథం) అక్టోబర్ 29: టీడీపీ సానుభూతిపరులకు చెందిన స్థలాన్ని స్వయంగా అధికారులే దగ్గరుండి కూల్చివేయడం దారుణమని టీడీపీ రాష్ట్ర సీనియర్ నేత రెడ్యం వెంకటసుబ్బారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం స్థానిక దుంపలగట్టు గ్రామానికి చెందిన పలువురి టీడీపీ నేతల నిర్మాణాలను ఎటువంటి నోటీసులు లేకుండా కూల్చేశారు. దీనిపై స్పందించిన రెడ్యం వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని కూల్చివేతలను అడ్డుకున్నారు. న్యాయం చేయాల్సిన అధికారులే టీడీపీ సానుభూతిపరులపై దాడులకు దిగడం దారుణమన్నారు. జగన్‌రెడ్డి మూడున్నరేళ్ల పాలనలో దోపిడీలు, దౌర్జన్యాలు పెరిగిపోయాయని, ప్రజా వ్యతిరేక పాలనకు ప్రజలు చరమగీతం పాడాలన్నారు.

# జె-గ్యాంగ్ చేతుల్లో ఉత్తరాంధ్ర విలవిల

● మండిపడ్డ టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు



విజయవాడ (చైతన్యరథం) అక్టోబర్ 29: సహజ ప్రకృతి వనరులకు నిలయమైన ఉత్తరాంధ్ర నేడు వైకాపా నాయకుల దోపిడీకి గురైందని, జె-గ్యాంగ్ చేతుల్లో ఉత్తరాంధ్ర ప్రజలు, ప్రకృతి అందాలు విలవిల్లాడుతున్నాయని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కింజారపు అచ్చన్నాయుడు ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం 17వ డివిజన్ రాణీగారితోటలో నాగుల చవితిని పురస్కరించుకొని స్థానిక శ్రీ సుబ్రమణ్యేశ్వర స్వామివారి దేవాలయంలో పూజలు నిర్వహించారు. అనంతరం గద్దె రామమోహన్ పేదలకు స్వయం ఉపాధి నిమిత్తం అందజేసిన టిఫిన్ మరియు తోపుడు బళ్లను అచ్చన్నాయుడు చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అచ్చన్నాయుడు మాట్లాడుతూ ఉత్తరాంధ్ర పరిరక్షణకు తెలుగుదేశంపార్టీ పిలుపునిస్తే నాయకులను అక్కడికి వెళ్లనివ్వకుండా వేలాది మంది పోలీసులతో జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం అడ్డుకుంటున్నారు. అక్కడ ఏ దోపిడీ లేకపోతే, జె-గ్యాంగ్ మరియు వైకాపా పాలెగాళ్లు ఏమీ దోచుకోకపోతే ఆ ప్రాంతాలను చూసేందుకు వెళుతున్న టీడీపీ వారిని ఎందుకు.. నిలువరిస్తున్నారని ప్రశ్నించారు. ఆంధ్ర ప్రజలు ఎక్కడికి వెళ్లినా రాజధాని ఏదో చెప్పుకోలేక తల దించుకొని ఆవేదన చెందుతున్నారన్నారు. గతంలో దేవాలయం లాంటి శాసన సభలో అమరావతిని రాజధానిగా చంద్రబాబు ప్రకటిస్తే సంపూర్ణ ఆమోదం తెలిపిన జగన్... ఆ పార్టీ నాయకులు నేడు మాటమార్చి మూడు రాజధానులకు తెరలేపారన్నారు. మూడు రాజధానుల ఉద్యమం పేరుతో నాటకాలు ఆడుతున్న వైకాపా మంత్రులు, జగన్ తాబేదార్లు అయిన విజయసాయి రెడ్డి, ధర్మాన ప్రసాదరావు, బొత్స సత్యనారాయణ, తమ్మినేని సీతారామ్, అమర్నాథ్ లాంటివారు ఉత్తరాంధ్రలో రూ.40వేల కోట్ల విలువ చేసే ప్రకృతి సంపదను, భూములను దోపిడీ చేశారని అచ్చెన్నాయుడు ఆరోపించారు. వీరికి నిజానికి ఆ ప్రాంతంపై ప్రేమ లేదని, అభివృద్ధి చేయాలన్న కాంక్ష అసలే లేదని కేవలం తాము దోపిడీ చేసినవాటి నుండి లాభాలు పొందాలన్న ఆపేక్షతో అక్కడ శాసన రాజధాని అని కృత్రిమ ఉద్యమం మొదలు పెట్టారని తెలిపారు. రాష్ట్రానికి అమరావతే ఏకైక రాజధానిగా ఉంటేనే రాష్ట్రం మొత్తం అభివృద్ధికి తోడ్పడుతుందని, వైకాపా మాట మార్చినట్లుగా తాము మార్చబోమని స్పష్టం చేశారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవా తత్పరతతో పేదలకు ఉపాధి మార్గాలు చూపిస్తున్న గద్దె రామమోహన్ ఇక్కడ ఎమ్మెల్యే ఉండడం నియోజకవర్గ ప్రజలు చేసుకున్న అదృష్టమని కొనియాడారు. గద్దె రామమోహన్ తనకు సోదరుడు లాంటి వాడని, ఆయన చేపట్టిన సేవా కార్యక్రమములో పాల్గొనడం సంతోషదాయకమని తెలిపారు. నాగులచవితి సందర్భంగా రాష్ట్ర ప్రజలందరికీ తెలుగుదేశం పార్టీ తరఫున అచ్చెన్నాయుడు శుభాకాంక్షలు తెలియజేశారు.

# రాయలసీమ అభివృద్ధిపై చర్చకు సిద్ధమా?

● వైసీపీ నేతలకు తెలుగుయువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవినాయుడు సవాల్



తిరుపతి (చైతన్యరథం) అక్టోబర్ 29: రాలయసీమ, తిరుపతి అభివృద్ధిపై వైసీపీ నేతలు తనతో చర్చకు సిద్ధమా? అని తెలుగుయువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవినాయుడు ప్రభుత్వానికి సవాల్ చేశారు. మోసపూరిత వాగ్దానాలతో అధికారంలోకి వచ్చిన జగన్‌రెడ్డి... దొంగే దొంగా... దొంగా... అని అరిచినట్లు వ్యవహరిస్తున్నారని అన్నారు. శనివారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.... రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ రెడ్డి రాయలసీమకు బుందేల్ ఖండ్ లాంటి ప్యాకేజ్, కడప జిల్లాకు ఉక్కు పరిశ్రమ, కడప-మదనపల్లె-బెంగళూరు రైలుమార్గానికి నిధులు సాధించడంలో పూర్తిగా విఫలం చెందారని అన్నారు. కృష్ణా బోర్డును విశాఖలో పెట్టాలని లేఖ రాసింది జగన్‌రెడ్డి ప్రభుత్వం కాదా? అని ప్రశ్నించారు. రాయలసీమ సాగునీటి ప్రాజెక్టులపై చర్చించేందుకు రాయలసీమ ఫోరం అని చెప్పుకుంటున్న మేధావులరా నాతో చర్చించే దమ్ము మీకుందా? అని రవినాయుడు సవాల్ విసిరారు. మూడున్నర సంవత్సరాల నుంచి గరుడ ఫ్లైఓవర్ నిర్మాణం చేపట్టలని ప్రభుత్వం మూడు రాజధానులు కడతామని చెప్పుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. టీడీపీ హయాంలో శ్రీసిటీ ఏర్పాటు చేసిన అనేక కంపెనీలు ఇప్పుడెందుకు వెనక్కి వెళ్లిపోతున్నాయో చెప్పే ధైర్యం వైసీపీ నేతలకు ఉందా? అని ప్రశ్నించారు. తిరుపతిలో మహిళా విశ్వవిద్యాలయం, సిమ్స్ ఆస్పత్రి, బర్డ్ ఆసుపత్రి, నగరానికి తెలుగు గంగ నీళ్లు, ఏయిర్ పోర్టు అభివృద్ధి, అనేక విద్యాసంస్థలు ఇలా ప్రతి ఒక్క అభివృద్ధి కార్యక్రమం నాడు టీడీపీ హయాంలోనే జరిగాయిని రవినాయుడు పేర్కొన్నారు. అనంతపురానికి ఇండస్ట్రియల్ కారిడార్, కర్నూల్ ఓర్వకల్‌లో మెగా సోలార్ పవర్ ప్లాంట్, సెంట్రల్ యూనివర్సిటీ, అనేక ఎత్తిపోతల పథకాలతో పాటు మౌలికసదుపాయాలు కల్పించిన ఘనత చంద్రబాబుకే దక్కిందన్నారు. రాయలసీమ వెనుకబాటు నుండి అభివృద్ధి వైపు మళ్లించడంతో పాటు ప్రజల జీవన ప్రమాణ స్థాయి పెంచాలని చంద్రబాబు ఆలోచన చేస్తే కొంతమంది మేధావులు ఆయనపై పనిగట్టుకుని మరీ విష ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. మూడున్నరేళ్లలో జగన్‌రెడ్డి సాధించింది శూన్యమని, దోచుకోవడం దాచుకోవడమే లక్ష్యంగా సాగుతున్న జగన్‌రెడ్డి పాలనకు ప్రజలే తగిన బుద్ధి చెబుతారని అన్నారు. రాయలసీమ ముసుగులో ప్రాంతీయవాదాన్ని రెచ్చగొట్టి ప్రజల మధ్య చిచ్చుపెట్టి పబ్బం గడుపుకోవాలని చూస్తున్న వైసీపీ ఎమ్మెల్యే భూమన కరుణాకర్‌రెడ్డి లాంటి నేతలు విషప్రచారం మానుకోకపోతే తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తోందన్నారు.

# శ్రేణులు ఐకమత్యంతో పనిచేయాలి : కాలవ శ్రీనివాసులు



రాయదుర్గం (చైతన్యరథం) అక్టోబర్ 29: తెలుగుదేశం పార్టీ గెలుపే లక్ష్యంగా అందరూ ఐకమత్యంతో పనిచేయాలని మాజీ మంత్రి, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. శనివారం ఉదయం రాయదుర్గం సీతా రామాంజనేయ కళ్యాణ మండపంలో నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. జగన్ విధ్వంసక, వినాశక చర్యలతో అన్నివర్గాల ప్రజలు విసుగెత్తి ఉన్నారన్నారు. వైసీపీ దుష్ట పాలనపై రాజీలేని పోరు సాగిస్తూనే ప్రస్తుత క్లిష్ట పరిస్థితుల్లో రాష్ట్రానికి చంద్రబాబు నాయకత్వ అవసరాన్ని ప్రజలకు తెలియజెప్పాలన్నారు. మేధావులు, విద్యావంతులు జగన్ పాలనను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారన్నారు. ఈ నేపథ్యంలో పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలో భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి విజయం అత్యంత కీలకమన్నారు. రాష్ట్ర అభివృద్ధిని కాంక్షించే పట్టభద్రులు టిడిపి ఎమ్మెల్సీ అభ్యర్థి గెలుపునకు కృషి చేయాలన్నారు. రాష్ట్రంలో ఉద్యోగాల కల్పన జరుగుతుందని ఎన్నో ఆశలతో జగన్మోహన్ రెడ్డికి ఓట్లేసి గెలిపించిన నిరుద్యోగులు ప్రస్తుతం నిరుత్సాహంగా ఉన్నారన్నారు. సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి, పాత పెన్షన్‌ను అమలుచేస్తానని పాదయాత్రలో హామీ ఇచ్చిన జగన్ రెడ్డి, గెలిచాక ఉపాధ్యాయులను దారుణంగా మోసం చేశాడన్నారు. ఇచ్చిన హామీని నెరవేర్చాలని నిరసనలు చేస్తున్న టీచర్లపై కక్షపూరితంగా వ్యవహరిస్తున్నాడన్నారు. జగన్ రెడ్డిని నైతికంగా ఓడించడంలో టిడిపి ఎమ్మెల్సీ గెలుపు ప్రధాన పాత్ర పోషిస్తుందన్నారు. గతంలో వివేక్ రవి చేతిలో ఎమ్మెల్సీ అభ్యర్థిగా జగన్మోహన్ రెడ్డి చిన్నాన్న వివేకానందరెడ్డి ఓటమి చెందడం ఒక సంచలనం రేకెత్తించిందన్నారు.

**సోషల్ మీడియా అసత్య ప్రచారాలను తిప్పికొట్టండి**

గత ఎన్నికల్లో వైసీపీ సోషల్ మీడియా ద్వారా అసత్య ప్రచారాలతో రాజకీయం చేసిందని ఆరోపించారు. బులుగు సోషల్ మీడియా బ్యాచ్ అబద్ధపు ప్రచారాలను తిప్పి కొట్టడానికి ఐటీడీపీ సిద్ధంగా ఉండాలని ఆర్టీఎస్(రియల్ టైం స్ట్రాటజీ) వేదిక ద్వారా కాలవ పిలుపునిచ్చారు. గడప గడపకు మన ప్రభుత్వంలో ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డికి ప్రజల నుండి తిట్లు, చీత్కారాలు ఎదురవుతున్నాయన్నారు. ఎమ్మెల్యేను నిలదీసిన ప్రజలపై వాలంటీర్లు దౌర్జన్యం చేసి, పింఛన్లు, అమ్మఒడి తొలగిస్తున్నారన్నారు. కేవలం వాలంటీర్లు ఎంచుకొన్న ఇళ్లకే 'కాపు' తిరుగుతున్నాడన్నారు. రాయదుర్గం నియోజకవర్గంలో దాదాపు 80 గ్రామాల్లో శ్రీరామిరెడ్డి తాగు నీటి పథకం కింద రెండు నెలల నుండి త్రాగు నీరు సక్రమంగా రాక ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వాల్మీకి సాధికారిత కన్వీనర్ పూల నాగరాజు, పట్టణ అధ్యక్షుడు పసుపులేటి నాగరాజు, మండల కన్వీనర్లు హనుమంత రెడ్డి, లాలేప్ప, కురుబ హనుమంతు, గిరిమల్లప్ప, బలరామి రెడ్డి, కౌన్సిలర్లు కురుబ ప్రశాంతి, బుళ్లారి జ్యోతి, క్లస్టర్లు కాదలూరు మోహన్ రెడ్డి, కేశవ రెడ్డి, ధనుంజయ, ఆనంద్ రాజు, పోరాళ్ల పురుషోత్తం, ఇనాయత్ బాషా, గొల్ల నాగరాజు, వాల్మీకి సిద్దప్ప, కాలవ సన్నన్న, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్లు గాజుల వెంకటేశులు, కడ్డిపూడి మహబూబ్ బాషా, మాజీ కౌన్సిలర్లు సంపత్ కుమారి, బండి భారతి, టంకశాల హనుమంతు, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ చంద్రహాస్, వైస్ చైర్మన్ బంగి శంకర్, జిల్లా రైతు ఉపాధ్యక్షుడు కాటా వెంకటేశులు, ఎంపిటిసి గంగాధర్, మొండి మల్లికార్జున, మాజీ జెడ్పిటీసీలు విజయ్ కుమార్, శ్రీరాములు, సర్పంచులు వన్నూరుస్వామి, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# బర్నబాస్ కుటుంబానికి న్యాయం చేయాలి



- పొన్నూరులో టీడీపీ నేతల కొవ్వొత్తుల ర్యాలీ

పొన్నూరు (చైతన్యరథం) అక్టోబర్ 29: ఇటీవల హత్యకు గురైన బర్నబాస్ కుటుంబానికి న్యాయం చేయాలని పొన్నూరులో టీడీపీ నాయకులు కొవ్వొత్తులతో నిరసన వ్యక్తం చేశారు. పొన్నూరులో జరుగుతున్న రేషన్ మాఫియా ముఠాకి ముఖ్య నాయకుడుగా స్థానిక ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య వ్యవహరించడం దుర్మార్గమన్నారు. హత్య గావించబడ్డ బర్నబాసు భార్య స్వయంగా ఎమ్మెల్యే రోశయ్య అతని అనుచరులే ఈ దారుణానికి పాల్పడ్డారని ఆరోపించారని... ఇప్పటి వరకు రోశయ్య వర్గం ఘటనపై ఎందుకు స్పందించ లేదో చెప్పాలన్నారు. హత్యకు గురైన బర్నబాసు భార్య ఫిర్యాదులో ప్రధాని అనుమానితులు నన్నపనేని వీరయ్య చౌదరి, కటారి వెంకటరమణలను పోలీసులు ఇప్పటి వరకు ఎందుకు అదుపులోకి తీసుకోలేదని ప్రశ్నించారు. కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న వీరయ్యచౌదరి, కటారి వెంకటరమణలు రేషన్ మాఫియా డబ్బు మమ్ముల్ని ప్రతినెల పోలీసులకు అందించడం వాస్తవం కాదా? అని టీడీపీ నేతలు నిలదీశారు. హత్యకు గురైన బాధిత కుటుంబాన్ని ఇప్పటి వరకు ఎమ్మెల్యే పరామర్శించకపోగా, పత్రికా సమావేశం నిర్వహించి న్యాయం చేస్తామని చెప్పడం ఎమ్మెల్యే రోశయ్యలోని అభద్రతా భావానికి నిదర్శనమన్నారు. దళిత కుటుంబానికి అన్యాయం చేయడమే కాకుండా నిందితులను ఎమ్మెల్యే రోశయ్య కాపాడుతున్నారని ఆరోపించారు. ప్రశాంతంగా ఉండే నియోజకవర్గంలో వైసీపీ నేతలు విష సంస్కృతికి తెర తీశారని, అలజడి సృష్టించి ప్రజల్ని భయభ్రాంతులకు గురి చేస్తున్నారన్నారు. ఎమ్మెల్యే రోశయ్య తన తప్పును కప్పిపుచ్చుకునేందుకు నేరాన్ని టీడీపీ నేత ధూళిపాళ్ల నరేంద్రపై నెట్టే ప్రయత్నం చేస్తున్నారని, ఇప్పటికైనా దోషుల్ని శిక్షించాలని టీడీపీ నేతలు డిమాండ్ చేశారు.

### ఎమ్మెల్సీ ఇక్బాల్ హత్యారాజకీయాలకు

# నిరసనగా రేపు బంద్

**టిడిపి, బిజెపితోపాటు గళమెత్తిన వైసిపి వర్గాలు**

హిందూపురం (చైతన్యరథం), అక్టోబర్ 29: సత్యసాయి జిల్లా హిందూపురంలో వైకాపా ఎమ్మెల్సీ మహ్మద్ ఇక్బాల్ కు వ్యతిరేకంగా వైకాపాలోని ఓ వర్గం సహా అన్ని రాజకీయ పార్టీల నేతలు ఏకమయ్యారు. హిందూపురం వైకాపా మాజీ సమన్వయకర్త చౌళూరు రామకృష్ణారెడ్డి హత్యను నిరసిస్తూ ఆర్అండబీ అతిథి గృహంలో నిర్వహించిన సమావేశంలో తెదేపా, బిజెపితోపాటు వైసిపిలోని ఒకవర్గం నేతలు కూడా హాజరుకావడం గమనార్హం. ఎమ్మెల్సీ ఇక్బాల్ గోబ్యాక్ నినాదంతో సోమవారం హిందూపురం బంద్ కు పిలుపునిచ్చారు. ప్రశాంతంగా ఉన్న హిందూపురంలో ఇక్బాల్ హత్యా రాజకీయాలను ప్రేరేపిస్తున్నారని వైకాపా సహా ఇతర పార్టీల నేతలు మండిపడ్డారు. హత్యకేసులో ఇక్బాల్‌ను %గూ%1, ఆయన పీఏను %గూ%-2గా చేర్చాలని డిమాండ్ చేశారు.

సోమవారం హిందూపురం వస్తున్న ఇక్బాల్ నియోజకవర్గంలో అడుగుపెట్టకుండా అడ్డుకోవాలని.. అన్నిపార్టీల నేతలు ఏకాభిప్రాయానికి వచ్చారు. ఇక్బాల్ గోబ్యాక్ నినాదంతో సోమవారం హిందూపురం బంద్‌కు అఖిలపక్షం నాయకులు పిలుపునిచ్చారు. శ్రీ సత్యసాయి జిల్లా హిందూపురంలో వైకాపా ఎమ్మెల్సీ మహ్మద్ ఇక్బాల్కు వ్యతిరేకంగా అన్ని రాజకీయ పార్టీల నేతలు ఏకమయ్యారు. స్వంత పార్టీ నేతల మీదనే క్రిమినల్ కేసులు పెట్టిస్తున్నారనే ఆరోపణలు ఎదుర్కొంటున్న వైకాపా ఎమ్మెల్సీ ఇక్బాల్కు వ్యతిరేకంగా హిందూపురంలో అధికార పార్టీ నేతలు మూడు వర్గాలుగా విడిపోయారు. దీనిలో రెండు వర్గాలు ఎమ్మెల్సీకి పూర్తిగా వ్యతిరేకంగా కార్యక్రమాలు, సమావేశాలు, ప్రకటనలు చేస్తుండేవారు.

ఈ క్రమంలోనే హిందూపురం వైకాపా మాజీ సమన్వయకర్త చౌళూరు రామకృష్ణారెడ్డి హత్యతో ఒక్కసారిగా అక్కడ రాజకీయ పరిస్థితులు మారిపోయాయి. హత్యారాజకీయాలు చేస్తూ ప్రశాంతంగా ఉన్న నియోజకవర్గంలో చిచ్చుపెడుతూ, స్థానికేతరుడైన ఎమ్మెల్సీని హిందూపురంలో అడుగుపెట్టనీయరాదని అన్ని రాజకీయ పార్టీల నేతలు తీర్మానించారు. వైకాపాలోని ఒక వర్గం, తెదేపా, భాజపా హిందూపురం నియోజకవర్గ నేతలంతా సంయుక్త సమావేశం నిర్వహించి ఎమ్మెల్సీ ఇక్బాల్కు వ్యతిరేకంగా ఏకాభిప్రాయంతో తీర్మానాలు చేశారు.

గతంలో ఎమ్మెల్సీ అక్రమాలపై వైకాపా నేత కొండూరు వేణుగోపాల్ రెడ్డి పట్టణ ప్రెస్ క్లబ్‌లో మీడియా సమావేశం నిర్వహిస్తుండగా, ఎమ్మెల్సీ ఇక్బాల్, ప్రెస్ క్లబ్ వద్దకు వెళ్లి స్వంత పార్టీ నేతలపై స్వయంగా రాళ్లదాడి చేశారు. మరో సందర్భంలో తెదేపా నేతలు కూడా ప్రెస్ క్లబ్ లో సమావేశం నిర్వహించటానికి వెళ్లగా ఎమ్మెల్సీ వర్గీయులతో దాడులు చేయించారు. నియోజకవర్గ వ్యాప్తంగా స్వంత పార్టీ వైకాపాతోపాటు తెదేపా, భాజపా నేతలపై ఎమ్మెల్సీ, ఆయన వర్గం కార్యకర్తల దాడులు, అరాచకాలపై ఆయా పార్టీల నేతలు ఎప్పటికప్పుడు ఖండించారు. ఈ నేపథ్యంలోనే తాజాగా వైకాపా మాజీ సమన్వయకర్త చౌళూరు రామకృష్ణారెడ్డి హత్యతో అన్ని రాజకీయ పార్టీల నేతలంతా ఎమ్మెల్సీకి వ్యతిరేకంగా ఒకే వేదికపై కలిశారు.



# ఇదే తుగ్లక్ వికృతేంద్రీకరణ

## శిధిలావస్థకు చేరి పెచ్చులూడుతూ ప్రాణాంతకంగా మారిన 3 ప్రాంతాల్లో భవనాలకు తాపీ సిమెంట్ కప్పలేనోడు..

## మూడు రాజధానులు కడతాడట!

### పగిలిన ప్రయాణికుల తలలు



పెచ్చులూడిన గుత్తి ఆర్టీసీ బస్టాండ్, గాయపడిన ప్రయాణికులు

#### పెచ్చులూడిన ఆర్టీసీ బస్టాండ్ పైకప్పు

గుత్తి, అక్టోబరు 29: [illegible]

**గుత్తి**



పోలీసుస్టేషన్‌లో పెచ్చులూడిన గ్రిడ్





తలకు తీవ్రగాయంతో కానిస్టేబుల్ జమలయ్య

### పోలీసుస్టేషన్‌లో పెచ్చులూడి పడి కానిస్టేబుల్‌కు తీవ్ర గాయాలు

- సీఐ కుమార్తెపైనా పడిన పెచ్చులు

మైలవరం, న్యూస్‌టుడే: [illegible]

**మైలవరం**

### గొడుగు నీడన విధులు

చిన్నపాటి చిరు జల్లులకే విశాఖ నగరం మల్కాపురం పరిధి గాంధీగ్రామ్‌లోని పశువుల ఆసుపత్రి భవనం భయాన్ని రేకెత్తిస్తోంది. భవనంపై వర్షపు నీరు శ్లాబు నుంచి లీకవుతోందని పశు వైద్యాధికారి డాక్టర్ సునీల్‌కుమార్ తెలిపారు. గత కొద్ది రోజులుగా కురుస్తున్న వర్షానికి వైద్యుడు కూర్చొన్న చోట కూడా నీరు కారుతోంది. దీంతో శనివారం సహాయకుడు గొడుగు పట్టుకోగా వైద్యుడు విధులు నిర్వహించారు. వర్షం కురిసిన ప్రతిసారి ఆసుపత్రిలో సిబ్బందితో పాటు వైద్యసేవల కోసం వచ్చే పశువులు, వాటి యజమానులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. దీన్ని పునర్నిర్మించాలని పాడిరైతులు యాజమాన్యం, అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ప్రయోజనం లేదు.

- [illegible]







వర్షానికి తడవకుండా సహాయకుడి గొడుగు నీడన విధులు నిర్వహిస్తున్న పశు వైద్యాధికారి [illegible]

**విశాఖపట్నం**